01ATP28_01ATP28.qxd 28-06-2023 PM 10:46 Page 1

అనంతపురం/శ్రీ సత్యసాయి
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
గురువారం 29 జూన్ 2023 పేజీలు : 04

పండుగ వాతావరణంలో జగనన్న అమ్మఒడి జిల్లా స్థాయి కార్యక్రమం

మెగా చెక్కును అందజేస్తున్న అతిథులు

హాజరైన ఎంఈఓలు, హెచ్ఎంలు, టీచర్లు, విద్యార్థులు

అనంతపురం న్యూటౌన్, జూన్ 28 ప్రభాతవార్త

2022-23 విద్యా సంవత్సరానికి సంబంధించి వరుసగా 4వ జగనన్న అమ్మఒడి జిల్లాస్థాయి కార్యక్రమం స్థానిక కెయస్ఆర్ జూనియర్ కళాశాల ప్రాంగణంలో పండుగ వ ఆతావరణంలో జరిగింది. ఈ కార్యక్రమానికి సభాధ్యక్షులుగా అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి, గౌరవ అతిథులుగా రాయదుర్గం శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి, జడ్పి చైర్పర్సన్ బోయ గిరిజమ్మ, నగర మున్సిపల్ కార్పోరేషన్ మేయర్ వసీం, విశిష్ట అతిథులుగా శాసనమండలి సభ్యులు వై.శివరామిరెడ్డి, రాష్ట్ర నాటక అకాడమి చైర్మన్ హరిత, అహుడ చైర్మన్ మహాలక్ష్మి శ్రీనివాసులు,జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎంఎల్ ఉమాదేవి, ఎడిసిసి బ్యాంకు చైర్మన్ లిఖిత, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్ పర్సన్ మేడా రామలక్ష్మి, డిప్యూటీ మేయర్లు వాసంతి సాహిత్య, కొగటం విజయభాస్కర్‌రెడ్డి, రజక కార్పోరేషన్ చైర్మన్ మీసాల రంగన్న తదతరులు పాల్గొన్నారు. తొలుత ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ.. సమాజంలో అసమానతలు పోవాలంటే విద్య ఒక్కటే మార్గమని నమ్మి విద్యకు పెద్ద పీట వేసిన ఘనత ముఖ్య వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. కులాలకు మతాలకు రాజకీయాలకు అతీతంగా పేదరకం ఒక్కటే ప్రామాణికంగా ప్రభుత్వ నిబంధనలకు లోబడి విద్యార్థుల తల్లుల ఖాతాల్లో నేరుగా 1500 రూపాయలు ప్రతి సంవత్సరం ప్రభుత్వం అందజేస్తున్నట్లు తెలిపారు. విద్యతోనే అభివృద్ధి సాధ్యమని విద్యా రంగంలో అనేక మార్పులు తీసుకొని వచ్చి పేద విద్యార్థుల అభ్యున్నతి కొరకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎంతగానో కృషి చేస్తున్నారని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా ముఖ్యమంత్రి చేతుల మీదుగా సుమారు 42,61,965 మంది తల్లు ఖాతాల్లో రూ.6,393.94 కోట్లు జమా చేయడం జరుగుతుందన్నారు. జిల్లా కలెక్టర్ గౌతమి మాట్లాడుతూ.. విద్య వల్లనే బంగారు భవిష్యత్తు లభిస్తుందన్నారు. ప్రభుత్వం గతంలో ఎన్నడూ లేని విధంగా విద్య వ్యవస్థను పటిష్ట పరిచి అనేక పతకాలు అమలు చేస్తోందన్నారు. ఈ సందర్భంగాప్రభుత్వ విప్ రామచంద్రారెడ్డి, ఎమ్మెల్సీ శివరామిరెడ్డి, జిల్లా పరిషత్ చైర్మన్ బోయ గిరిజమ్మ, మేయర్ వసీం, రాష్ట్ర నాటక అకాడమి చైర్మన్ హరిత, డిప్యూటీ మేయర్లు వాసంతి, కొగటం విజయభాస్కర్‌రెడ్డి తదితరలు వేర్వేరుగా మాట్లాడుతూ.. పేద కుటుంబాల్లోని పిల్లలందరూ బాగా చదివి ఆర్థికంగా ఎదగాలన్న మంచి ఆలోచనలతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జగనన్న అమ్మఒడి, జగనన్న వసతి దీవెన, జగనన్న విద్యా కానుక, నాడునేడు తదితర అనేక కార్యక్రమాలు అమలు చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి సాయిరాం, డిప్యూటీ డీఈఓ పద్మప్రియ, శంకర ప్రసాద్, డీఈవిఓ వెంకటరమణ నాయక్, డీఈఓ ఆఫీస్ ఏఎస్ఓ ఓబుల్‌రెడ్డి, ఏపీఓలు మారుతి, నాగరాజు, అన్ని మండలాల ఎంఈఓలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

వైభవంగా శ్రీజగన్నాథ రథయాత్ర

హిందూపురం, జూన్ 28 ప్రభాతవార్త

అంతర్జాతీయ కృష్ణచైతన్య సంఘం (ఇస్కాన్) ఆధ్వర్యంలో పట్టణంలో శ్రీజగన్నాథ రథయాత్ర బుధవారం సాయంత్రం అత్యంత వైభవంగా జరిగింది. సంస్థ ప్రతి నిధులు, హిందూ సంఘాల ఆధ్వ ర్యంలో ముద్దిరెడ్డిపల్లి నుండి రథ యాత్ర ప్రారంభమై తెలుగుతల్లి

రథయాత్రకు భారీగా తరలివచ్చిన జనం

రథంపై దేవతామూర్తులు

సర్కిల్, మెయిన్‌రోడ్డు మీదుగా టిటిడి కళ్యాణమండపానికి చేరుకుంది. శ్రీకృష్ణ హరేరామ నినాదాలు భక్తులు చేస్తూ అందుకు అనుగుణంగా నృత్యం చేశారు. తొలిసారి హిందూపురంలో జరిగిన ఈ రథయాత్రలో సోదరి సుభద్ర సమేత బలరామకృష్ణుల మూలవిరాట్లు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ప్రపంచ ప్రసిద్ధి చెందిన శ్రీపురి జగన్నాథ రథయాత్ర ప్రస్తుతం జరుగుతున్న నేపథ్యంలో దేశంలోని అనేక ప్రాంతాల్లో కూడా రథయాత్రను ఇస్కాన్ సంస్థ చేపట్టింది. ఈ కార్యక్రమంలో స్వామీజీ భక్తివేదాంతస్వామి, ప్రతినిధులు పామిశెట్టి శేఖర్, మంచాల మారుతి, నామాల రవి, హిందూ సంస్థల ప్రతినిధులు చారుకీర్తి, రమేష్‌రెడ్డి, చలపతి, సురువు రామాంజినేయులు, తదితరులు పెద్దసంఖ్యలో హాజరయ్యారు. తదుపరి టిడిపి కళ్యాణమండపంలో జగన్నాథ లీల ప్రవచనాలు నిర్వహించారు.



కల్తీలేని అమ్మడైయిరీ పాలను కొనుగోలు చేయండి

- రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి

అనంతపురం రూరల్,జూన్28ప్రభాతవార్త:

అనంత రూరల్ మండలం ఆలమూరు గ్రామ సమీపంలో పది వేల మంది అమ్మల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసి నడిచే అమ్మ సహకార డైయిరీ పాలనే ప్రతి కుటుంబం కొనుగోలు చేయాలని రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి పిలుపునిచ్చారు.బుధవారం అనంత రూరల్ మండలం కక్కలపల్లి కాలనీ,పాపంపేట పంచాయితీలలోని సచివాలయాల పరిధీలో గల డ్వాక్రా సంఘాల మహిళాలతో సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళా సాధికారితే లక్ష్యంగా అమ్మ డైయిరీని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.ఈ డైయిరీ నుంచి జూలై 1 నుంచి పాలను సేకరించడం జరుగుతుందని సేకరించిన పాలను తక్కువ ధరకే నాణ్యమైన పాలను ఇంటికే చేర్చుతామన్నారు.గతంలో పాడి రైతుల కష్టానికి తగ్గ ప్రతిఫలం అభించేది కాదని 2019కి ముందు మూడుశాతం వెన్నకల్గిన ఆవుపాలు లీటరు రూ.20తోపాడి రైతల వద్ద కొనుగోలు చేసి వాటీని బయట రూ.40నుంచి 45కు విక్రయించి పాడి రైతుల కష్టాన్ని ప్రైవేట్ డైయిరీ నిర్వహుకులు ఆధాయంను మార్చుకునేవారన్నారు. సిఎం వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి వచ్చిన తరువాత ఆమూల్‌ను తీసుకురావడంతో అక్రమ పాల వ్యాపారినికి అడ్డుకట్టపడి పాడిరైతులకు ఆశించిన స్థాయిలో గిట్టుబాటు ధర కల్పిస్తూ వచ్చారన్నారు.10 వేల మంది మహిళా పాడి రైతులను సమీకరించి వారందరికి సభ్యత్వం కల్పించి ఆలమూరు సమీపంలో 5 ఎకరాల స్థలంలో దాతలు సహకారంతో,మా సొంత నిధులు రూ.20కోట్లు డైయిరీని ఏర్పాటు చేసి ఆ డైయిరీని మహిళాలకు ఉచితంగా ఇచ్చామన్నారు.మహిళా రైతులకు మంచి చేతునే నాణ్యమైన పాలను ప్రజలకు అందివ్వడమే లక్ష్యమన్నారు. మంచిపేరు తెచ్చుకుంటేనే పదికాలాల పాటు ఉంటుందని సభ్యులకు తెలియజేయడం జరిగిందన్నారు. కల్తీలేని పాలను అందించడమే అమ్మ డైయిరీ లక్ష్యమన్నారు.మిగిలిన డైయిరీల కంటే రూపాయి తక్కువకే నాణ్యమైన పాలను డోర్ డెలవరీ చేయాలని ఆలోచిస్తున్నామన్నారు. వచ్చిన లాభం అంతా కూడా ప్రతి మూడు నెలలకోసారి సభ్యులు పంచుకుంటారన్నారు.ములకనూరు డైయిరీని స్పూర్తిగా తీసుకుని అమ్మడైయిరీని ఏర్పాటు చేయడం జరిగిందని 25 వేల మంది పాడి రైతుల సభ్యులగా ఉన్న ములకనూరు సహకార డైయిరీ సక్సెస్‌ఫుల్‌గా రన్ అవుతుందని అమ్మ సహకార డైయిరీ కూడా కల్తీలేని పాలను అమ్ముతుందన్నారు.ఈ కార్యక్రమంలో బిసి నాయకుడు ధనుంజయ యాదవ్,మండల యూత్ కన్వీనర్ డాక్టర్.కె.శ్రీనివాసులు,జెసిఎస్ కన్వీనర్ మఠం శ్యాంసుందర్‌శాస్త్రి,సర్పంచ్ తేజశ్వణీ,ఎంపిటిసి సందీప్ యాదవ్,మాజీ ఎంపిటిసి అపర్ణ,ఎంపిడిఓ వై.పుల్లయ్య,ఏపిఎం నల్లప్ప,నాయకుడు ఈశ్వరయ్య,అధిక సంఖ్యలో డ్వాక్రా సంఘాల మహిళాలు తదితరులు పాల్గొన్నారు.

అమ్మ ఒడి రూ.208.516 కోట్లు పంపిణీ

మెగా చెక్‌ను విద్యార్థులకు అందిస్తున్న జిల్లా కలెక్టర్ పి.అరుణ్ బాబు తదితరులు

ప్రత్యక్ష ప్రసారం ద్వార వీక్షిస్తున్న జిల్లా కలెక్టర్ తదితరులు

శ్రీసత్యసాయిజిల్లా, జూన్ 28, ప్రభాతవార్త ప్రతినిధి:

శ్రీసత్యసాయి జిల్లా వ్యాప్తంగా వరుసగా 4వ యేడాది అమ్మ ఒడి పథకంలో భాగంగా 1,60,397 మంది విద్యార్థుల తల్లుల ఖాతాలలోకి రూ.208.516 కోట్ల నగదు జమ అయినట్లు జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు తెలియజేశారు. బుధవారం పార్వతీపురం మాన్యం జిల్లా కురుపాంలో జగనన్న అమ్మ ఒడి పథకం 4వ యేడాది నగదు జమ చేసే కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి బటన్ నొక్కి ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని ప్రత్యక్ష ప్రసారం ద్వారా పుట్టపర్తి కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు, జిల్లా అగ్రి అడ్వైజరీ బోర్డు ఛైర్మన్ రమణారెడ్డి, మున్సిపల్ ఛైర్మన్ తుంగా ఓబుళపతి, ఇన్‌చార్జ్ డిఇఓ రంగస్వామి తదితరులు వీక్షించారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, పేదల కుటుంబాల్లో పిల్లల చదువులకు పేదరికం అడ్డుకారాదని ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి ఈ పథకం ప్రవేశపెట్టి తల్లుల ఖాతాలలోకి నేరుగా నగదును జమ చేస్తున్నట్లు తెలియజేశారు. గుర్తింపు పొందిన అన్ని ప్రభుత్వ, ప్రైవేటు ఏయిడెడ్, అన్‌ఎయిడెడ్, జూనియర్ కళాశాలలు, అన్ని గురుకుల పాఠశాలల్లోను, కళాశాలల్లోను 1వ తరగతి నుండి ఇంటర్మీడియట్ వరకు చదువుతున్న నిరుపేద కుటుంబాలకు చెందిన విద్యార్థుల తల్లుల ఖాతాలలోకి యేడాదికి రూ.15,000 చొప్పున కులమతాలకు అతీతంగా, ఎలాంటి భేధాభిప్రాయాలు లేకుండా అందించడం జరుగుతోందన్నారు. ఈ ఆర్థిక సాయాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకొని చదువులో రాణించాలని జిల్లా కలెక్టర్ ఆకాంక్షించారు. అనంతరం విద్యార్థులకు రూ.208.5 కోట్ల మెగా చెక్‌ను జిల్లా కలెక్టర్ అందించారు. ఈ కార్యక్రమంలో ఎంఇఓలు, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే ముఖ్యమంత్రి ధ్యేయం

-ఎమ్మెల్యే పి.వి.సిద్దారెడ్డి

పథకాల గురించి అడిగి తెలుసుకుంటున్న ఎమ్మెల్యే

తలుపుల,జూన్28,ప్రభాతవార్త:

ప్రజా సంక్షేమమే ధ్యేయంగా మన ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పని చేస్తున్నారని ఎమ్మెల్యే పి,వి.సిద్దారెడ్డి పేర్కొన్నారు.గడప గడపకు కార్యక్రమంలో బాగంగా బుదవారం నూతనకాలువ సచివాలయ పరిదిలోని పల్లవాండ్లపల్లి,నంగివాండ్లపల్లి,దిగువ మాదిగపల్లి,దిగువ భైగారిపల్లి, వైయస్సార్ కాలనీ,ఎగువ మాదిగపల్లి,బండ్లపల్లి పల్లి బీసీ కాలనీ, నాగప్పగారిపల్లిలో నిర్వహించారు. నాయకులు కార్యకర్తలు ఎమ్మెల్యేకి పూలమాలలతో, మంగళహారతులతో ఎమ్మెల్యేకి ఘనస్వాగతం పలికారు. ఎమ్మెలే్య ప్రతి ఇంటి గడప తొక్కుతూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల బుక్‌లెట్‌లను అందచేస్తూ పథకాల గురించి అడిగి తెలుసుకొన్నారు.మన ముఖ్యమంత్రి తన సుదీర్ఘమైన పాదయాత్రలో ఇచ్చిన మాట ప్రకారం అధికారంలోకి వచ్చిన నాటి నుండి నేటి వరకు 95శాతం హామీలను నేరవేర్చారన్నారు.తాము చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజలకు ఏ విదంగా లబ్ది చేకూరుతున్నాయో తెలుసుకునేందుకే గడప గడప కార్యక్రమాన్ని నిర్వహిస్తూ ఇంకా ఏమైనా సమస్యలుంటే అక్కడికక్కడే పరిష్కరించేందుకు చర్యలు చేపట్టారన్నారు.కొంతమంది ప్రజలు కొన్ని సమస్యలు ఎమ్మెల్యే దష్టికి తీసుకెళ్ళగా వెంటనే అప్పటికప్పుడు సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ప్రజలకు,ప్రభుత్వానికి సంభందాలు నెలకొల్పి జనరంజక పాలన మన ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి చేస్తున్నారన్నారు.గ్రామ సచివాలయ వ్యవస్థ ద్వారా ప్రభుత్వ సంక్షేమ పథకాలు నేరుగా వాలంటీర్ల ద్వారా ప్రజలకు చేరవేస్తున్నామన్నారు.ముఖ్యంగా పేదరికాన్ని దూరం చేసేందుకే ముఖ్యమంత్రి కంకణం కట్టుకున్నారని తెలిపారు.తెలుగుదేశం పార్టీ అధికారంలో ఎన్నో మేనిపెస్టోలను పెట్టి ఏ ఒక్కటి నెరవేర్చలేదన్నారు.జగన్‌మోహన్‌రెడ్డిని కించ పరచాలన్న ఉద్దేశంతో బురద జల్లే కార్యక్రమం చేపట్టిందన్నారు.ప్రజలు 2019 ఎన్నికల్లో ఇచ్చిన తీర్పే 2024లో ఇస్తారని మళ్ళీ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డిని ఎన్నుకుంటారని ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలోఎంపిపి రఫినాయక్, సేవాదల్ జోనల్ ఇంచార్జ్ డి,కె.బాబు సుదర్శన్‌రెడ్డి,సర్ప ంచులు శ్రీరామిరెడ్డి, షేక్షావలి,మాజీ సర్పంచులు పురుషోత్తంరెడ్డి, ఫయాజ్ అహమ్మద్, మాజీ జడ్పి వైస్ చైర్మన్ కులశేఖర్‌రెడ్డి,టీచర్ టోపి రమణ, గోపాల్‌రెడ్డి మౌళా,వివేకానందరెడ్డి క్రిష్ణారెడ్డి,లోకనాథరెడ్డి,తదితర నాయకులు, కార్యకర్తలు వివిదశాఖల అదికారులు పాల్గొన్నారు.

వచ్చే తరం మనకంటే బాగుండాలి

- రాష్ట్ర ప్రభుత్వ విద్యా సలహాదారులు ఆలూరు సాంబశివారెడ్డి

అమ్మఒడి చెక్కును విడుదలచేస్తున్న సీఎం జగన్‌మోహన్‌రెడ్డి

అమ్మఒడి బటన్ నొక్కుతున్న జగన్ మోహన్‌రెడ్డి

శింగనమల, జూన్ 28 ప్రభాతవార్త

వచ్చే తరంమనకంటే బాగుండాలని ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి వరుసగా నాలుగవ ఏడాది జగనన్న అమ్మఒడి ద్వారా 1వ తరగతినుంచి ఇంటర్మీడియెట్ తల్లుల ఖాతాల్లోకి 6,393 కోట్లు జమా చేశారని రాష్ట్ర ప్రభుత్వ విద్యా సలహాదారు ఆలూరు సాంబశివారెడ్డి తెలిపారు. కురాపాంలో జరిగిన సభలో రాష్ట్ర ముఖ్యమంత్రి బటన్ నొక్కి విద్యార్థుల తల్లుల ఖాతాల్లోకి నేరుగా అమ్మఒడి ఆర్థిక సాయాన్ని అందించారని, ఈ కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోపాటు రాష్ట్రప్రభుత్వ విద్యా సలహాదారులు ఆలూరు సాంబశివారెడ్డి, విద్యాశ్యాఖ మంత్రి బొత స సత్యనారాయణ, అధికారులతోపాటు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు. అనంతరం ఆలూరు సాంబశివారెడ్డి మాట్లాడుతూ.. తాజాగా వరుసగా నాల్గవ ఏడాది అమ్మఒడి ద్వారా అందించే మొత్తంతో కలిపితే ఇప్పటి వరకు 26.067 కోట్లమేర లబ్ది చేకూరిందని, నాలుగేళ్లలో మొత్తం విద్యా రంగంపై ప్రభుత్వం 66.722 కోట్లు వెచ్చిందని ఆయన పేర్కొన్నారు.

అగ్ని ప్రమాదాల నివారణకు కృషి చేయాలి

- జిల్లా కలెక్టర్ యం.గౌతమి

పరికరాలను పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్ గౌతమి

అనంతపురం న్యూటౌన్, జూన్ 28 ప్రభాతవార్త

జిల్లాలో ఉన్న అగ్నిమాపక సేవా సిబ్బంది అగ్ని ప్రమాదాల నివారణకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి ఆదేశించారు. బుధవారం సాయంత్రం అనంతపురంలోని జిల్లా అగ్నిమాపక శాఖ కేంద్రాన్ని సందర్శించి ప్రభుత్వం ద్వారా సుమారు రూ.15 లక్షల వ్యంతో మంజూరైన 199 వివిధ విపత్తుల నివారణకు సంబంధించిన పరికరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. అగ్నిమాపక సేవా సిబ్బంది, రక్షణ, పునరావాస కార్యక్రమాల్లో బాధ్యతగా విధులు నిర్వర్తించి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సహాయ జిల్లా అగ్నిమాపక అధికారి కెపి.లింగమయ్య, ఇతర అగ్నిమాపక శాఖ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

02ATP27_02ATP27.qxd 28-06-2023 PM 10:53 Page 1

ఐఎంఎ నూతన కార్యవర్గం ఎన్నిక

కొత్త అధ్యక్షులు డాక్టర్ నరసింహారెడ్డి

హిందూపురం, జూన్ 28 ప్రభాతవార్త : ఇండియన్ మెడికల్ హిందూపురం విభాగం నూతన కార్యవర్గాన్ని బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా డాక్టర్ నరసింహారెడ్డి, కార్యదర్శి సుప్రవీణ్, కోశాధికారి డాక్టర్ సతీష్‌రెడ్డి, ఉపాధ్యక్షులు చంద్రకిరణ్‌రెడ్డి, తదితరులు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా అధ్యక్ష, కార్యదర్శులు మాట్లాడుతూ హిందూపురం ప్రజల ఆరోగ్యం కోసం తమ వంతు బాధ్యతలు నిర్వహిస్తామన్నారు. అనంతరం పదవీవిరమణ చేసిన అధ్యక్షులు డాక్టర్ వెంకటరమణ సేవలను కొనియాడుతూ ఘనంగా సత్కారం చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కేశవులు, బాలాజీ, శ్రీనివాసరెడ్డి, లోకనాథ్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

పివి నరసింహారావు జయంతి వేడుకలు

పివి చిత్రపటం వద్ద నివాళుల దృశ్యం

హిందూపురం టౌన్, జూన్ 28 ప్రభాతవార్త : మాజీ ప్రధానమంత్రి, తెలుగుబిడ్డ పివి నరసింహారావు జయంతి వేడుకలను స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బుధవారం నిర్వహించారు. ఆ పార్టీ సీనియర్ నేత బాలాజీమనోహర్ ఆధ్వర్యంలో పివి నరసింహారావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. తెలుగుబిడ్డగా మొట్టమొదట ప్రధానమంత్రి పదవిని అలంకరించిన పివి దేశంలో ఆర్థిక సంస్కరణలను తీసుకొచ్చి నేటి ఆర్థిక విప్లవానికి ఆద్యులు అయ్యారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో సమీవుల్లా, జమీల్, తదితరులు పాల్గొన్నారు.

కన్నులపండువగా శ్రీరుక్మిణీపాండురంగస్వామి కళ్యాణం

శ్రీరుక్మిణీపాండురంగస్వామి కళ్యాణం నిర్వహిస్తున్న దృశ్యం

హిందూపురం టౌన్, జూన్ 28 ప్రభాతవార్త : పట్టణంలోని ముద్దిరెడ్డిపల్లిలో వెలసిన శ్రీరుక్మిణీపాండురంగ స్వామి ఆలయం బ్రహ్మోత్సవాలల్లో భాగంగా బుధవారం స్వామివారి కళ్యాణోత్సవం కన్నుల పండువగా జరిగింది. వేదమంత్రాల నడుమ జరిగిన ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రతినిధులు, భక్తులు పాల్గొన్నారు. కాగా గురువారం బ్రహ్మరథోత్సవం నిర్వహించనున్నారు.

మండల విద్యాధికారిగా బాధ్యతలు స్వీకరించిన మధుమోహన్

మండల విద్యాధికారిని సన్మానం చేస్తున్న దృశ్యం

కంబదూరు, జూన్ 28, ప్రభాతవార్త: మండల విద్యాధికారిగా మధుమోహన్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేస్తున్న ఎంఈఓ సాయికృష్ణ ఎంఈఓ-2గా కుదేరుకు బదిలీపై వెళ్లారు. ఆయన స్థానంలో పుట్టపర్తిలో ఎస్ఎస్సీ కార్యలయంలో ప్లానింగ్ కోఆర్డినేటర్‌గా పనిచేస్తున్న మధుమోహన్ కంబదూరులో బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా కార్యలయం సిబ్బంది కరుణ. రఘు, ఉపాధ్యాయులు మండళకుంట నాగరాజు. దాసరి తిప్పేస్వామి, గురుమూర్తి, మారెన్న, ఎర్రిస్వామి, ఓబులేసు, సంజీవ, తిమ్మన్న, బ్రాహ్మనంద, జయలక్ష్మి, మల్లికార్జున తదితరులు ఆయనకు ఘన స్వాగతం పలికి శాలువాతో సత్కరించారు.

రీ సర్వేపై సమీక్ష సమావేశం

సమావేశంలో మాట్లాడుతున్న తహశీల్దారు

బొమ్మనహాళ్, జూన్ 28 ప్రభాతవార్త : మండలకేంద్రంలోని సచివాలయంలో బుధవారం రెండవ విడత భూ సర్వేపై తహశీల్దారు శ్రీనివాసులు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ.. రీ సర్వే కార్యక్రమానికి రైతులు సహకరిస్తే సజావుగా సకాలలంఓ పూర్తి అవుతుందన్నారు. దేవాదాయ శాఖ భూములు, అసైన్డ్ భూములు గల రైతులకు సంబంధించిన అధికారులకు రైతులు సహకరించాలని వారు కోరారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు రెండవ విడత బొమ్మనహాళ్, దర్గాహొన్నూరు, శ్రీధర్‌ఘట్ట, గోవిందవాడ, గ్రామాలలో రీ సర్వే నిర్వహించడం జరుగుతుందని వారు సూచన ప్రాయంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో వారితో రీ సర్వే స్పెషల్ ఆఫీసర్ సుజాత, మండల సర్వేయర్ రవితేజ, విఆర్ఓ తిమ్మప్ప, సచివాలయ సిబ్బంది, ప్రజా ప్రతినిధులు అనిల్, లాలెప్ప, ఫోటో స్టూడియో బసవరాజు, పయ్యావుల సత్యనారాయణ, రైతులు పాల్గొన్నారు.

క్రీడా స్ఫూర్తి గ్రామీణ క్రీడాకారులు అలవర్చుకోవాలి

మరొకసారి తన ఊరికి సాయం చేసిన యువకుడు

శెట్టూరు, జూన్ 28 ప్రభాతవార్త : మండలం పరిధిలో లక్ష్మంపల్లి గ్రామంలో గత పది రోజుల నుంచి క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించారు. సొంత గ్రామంలో జరుగుతున్న క్రికెట్ టోర్నరమెంట్‌కు బెంగుళూరు పట్టణంలో సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ పని చేస్తున్న మంగలి రఘునేను పుట్టిన గ్రామంలో క్రీడాకారులు కోసం నా వంతు సహాయంగా 20వేలు ఆర్థిక సహాయం అందించారు. తన పుట్టిన ఊరుని ఏ మాత్రం మరువకుండా ఎప్పుడు ఏదో ఒక సహాయం చేస్తూ వార్తల్లోనిలిచే ఈ యువకుడు మరోసారి తన పుట్టిన ఊరికి సహాయం చేసి వార్తలను నిలిచాడు. గత 20రోజులుగా తనపుట్టినఊరులో గ్రామంలోని యువకులంతాచేరి క్రికెట్‌టోర్నమెంట్‌ను నిర్వహించడంచాలా సంతోషకరమని ఇంతటి మొత్తంలో ఆర్థిక సాయం చేసిన కుటుంబ సభ్యులందరికీ ఊరిలో యువకులు, గ్రామస్తులు గ్రామ పెద్దలు అందరూ అభినందించారు.

జూదరులు అరెస్టు

బెలుగుప్ప, జూన్ 28 ప్రభాతవార్త : మండల పరిధిలోని బూదిగుమ్మ రామసాగ్రంలో గ్రామ శివారుల్లోని కంప చెట్లలో పేకాట ఆడుతున్న వ్యక్తులను ఆ గ్రామప్రజల సమాచారం మేరకు వెంటనే ఎస్ఐ రామకృష్ణ, పోలీసు సిబ్బంది 7 మందిని అరెస్టు చేసి వారి వద్ద నుంచి 14,500 రూపాయలు స్వాధీనం చేసుకున్నారు. వారిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తామని ఎస్ఐ రామకృష్ణ తెలిపారు.

గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం

ఇంటింటికీ వెళ్లి ప్రజలతో మాట్లాడుతున్న విశ్వేశ్వర్‌రెడ్డి

బెలుగుప్ప, జూన్ 28 ప్రభాతవార్త : మండల పరిధిలో తగ్గపర్తి గ్రామంలో బుధవారం రోజు ప్రభుత్వం చేపట్టిన ప్రతిష్టాత్మకమైన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని వైస్ ఎంపిపి పుష్పవతి, సర్పంచు మౌనిక ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఉరవకొండ ఇన్‌చార్జ్, మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర్‌రెడ్డి హాజరయ్యారు. విశ్వేశ్వర్‌రెడ్డికి గ్రామస్తులు ఘన స్వాగతంపలికారు. ఈసందర్భంగా ఆయన ఇంటింటికీవెళ్లిప్రజల సమస్యలను తెలుసుకున్నారు. అనంతరం మండల అధికారులకు పరిష్కారం చూపించాలని వారికి తెలియజేశారు. మండలంలో 3,918 మందికి గాను 5,934 కోట్లు అమ్మఒడి విద్యార్థిని, విద్యార్థులకు పడిందని మండల విద్యాధికారి మల్లారెడ్డి తెలిపారు. అనంతరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అమ్మఒడిని విశ్వేశ్వర్‌రెడ్డి చేతులు మీదుగా ప్రారంభించారు. నాలుగు సంవత్సరాల నుంచి ప్రతి విద్యార్థులకు అమ్మఒడి జమా చేస్తున్న మన ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి థ్యాంక్స్ చెబుతామని విద్యార్థులకు తెలియజేశారు. ఈకార్యక్రమంలో మాజీఎంపిటిసి గోపాల, ప్రతాప్‌నాయుడు, శేఖర్, అనిల్, ఎరిస్వామి, నరేందర్, ఎం.ఎరిస్వామి, తిమ్మప్ప, మండల కన్వీనర్ శ్రీనివాసులు, ఎంపిపి పెద్దన్న, జడ్పిటిసి మమత త్రిలోకనాథరెడ్డి, రాష్ట్ర వాల్మీకి డైరెక్టర్ రామాంజినేయులు, కరుణాకర్, రమణపల్లి సర్పంచు రమేష్, నక్కలపల్లి సర్పంచు రామిరెడ్డి, అంకంపల్లి సర్పంచు రుద్రానంద, కాలవ పల్లి సర్పంచు పెద్దన్న, అంకంపల్లి ఎంపిటిసి శ్రీనివాసరెడ్డి, వైఎస్ఆర్‌సిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బండెనుక బండి నడిపి కదలిన తమ్ముళ్ళు

చైతన్య యాత్రకు తరలిన తమ్ముళ్ళు

డి.హిరేహాళ్ జూన్ 28 ప్రభాత వార్త : తమ్ముళ్ళ పచ్చరంగు జోరుతో పల్లెలు, రహదార్లు పచ్చరంగు అలుము కున్నాయి. చాలాకాలం అనంతరం తమ్ముళ్ళ ఉత్సాహం ఉరుకులేసింది. బండెనుక బండి పెట్టి తెలుగు తమ్ముళ్ళు మోటారు సైకిళ్ళు, ఇతర వాహనాల్లో భవిష్యత్తుకు గ్యారెంటీ

మోటారు సైకిళ్ళపై వెళ్తున్న పచ్చదండు

చైతన్య యాత్రకు తరలి వెళ్ళారు. వివరాల్లోకి వెళ్తే బుధవారం రాయదుర్గం పట్టణంలో మాజిమంత్రి, తెదేపా పొలిట్‌బ్యూరో కాలవ శ్రీనివాసులు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన భవిష్యత్తుకు గ్యారెంటి చైతన్య రథయాత్రకు డి.హిరేహాళ్ మండలం నుండి మోటారుసైకిళ్ళు, ఇతర వాహనాల్లో భారీ సంఖ్యలో తరలివెళ్ళారు. మండల తెదేపా కన్వీనర్ హనుమంతరెడ్డి, తెదేపా జిల్లా ఉపాధ్యక్షులు నాగవళ్ళి రాజు, తెదేపా మండల బూత్ కమిటీ కన్వీనర్ పాటిల్ మోహన్‌రెడ్డి, ఎంపీటీసీలు మొండి మల్లికార్జున, గంగాధర, తెదేపా నాయకులు కల్యం తిప్పేస్వామి, దొడగట్ట రామాజనేయులు ఇతర నాయకుల ఆధ్వర్యంలో తమ్ముళ్ళు తరలి కార్యక్రమంలో పాల్గొన్నారు. మండల పరిధిలోని మడేనహళ్ళి, మలపనగుడి, డి.హిరేహాళ్, జాజరకల్లు, పులకుర్తి, మల్లికేతి, నాగలాపురం, చెర్లోపల్లి, సోమలాపురం, కాదలూరు, దొడగట్ట, గొడిసెలపల్లి, ఎం.హనుమాపురం, మురడి, హులికల్లు పంచాయతీల పరిధిలోని అన్ని గ్రామాల నుండి తెలుగు తమ్ముళ్ళు ఉప్పెనలా కదిలి వెళ్ళారు.

చైతన్య రథయాత్రకు తరలి వెళ్లిన తెలుగు తమ్ముళ్లు

రథయాత్రకు తరలి వెళ్తున్న తెలుగు తమ్ముళ్లు

బొమ్మనహాళ్, జూన్ 28 ప్రభాతవార్త : మండల పరిధిలోని బొమ్మనహాళ్, శ్రీధరఘట్ట, గోవిందవాడ, గోనేహాళ్, దేవగిరి, దర్గాహొన్నూరు, ఉద్దేహాళ్, ఎల్‌బి.నగర్ తదితర గ్రామల నుంచి వేలాది మంది టీడీపీ నాయకులు, కార్యకర్తలు బస్సు యాత్రకు వెళ్లారని మండల కన్వీనర్ బలరామిరెడ్డి, రాష్ట్ర తెలుగు రైతు ఉపాధ్యక్షులు కేశవరెడ్డిలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాయదుర్గం నియోజకవర్గానికి బవిష్యత్తుకు గ్యారెంటీ చైతన్య రథయాత్ర రావడంపై మండలం నుంచి పెద్ద ఎత్తున తరలివెళ్లారని బుధవారం రాయదుర్గం, కణేకల్లు ప్రాంతాల్లో జరిగిన బస్సు యాత్రకు మాజీ మంత్రి కాలవ శ్రీనివాసులు ఆధ్వర్యంలో యాత్ర కొనసాగించారు. తరలి వెళ్లిన వారిలో మార్కెట్‌యార్డు మాజీ చైర్మన్ చంద్రహాస్, సింగిల్ విండో మాజీ అధ్యక్షులు కొత్తపల్లి మల్లికార్జున, తెలుగు రైతు నియోజకవర్గ అధ్యక్షులు ఎరగుంట్ల వెంకటేషులు, మాజీ జడ్పిటిసి జగన్నాథ్‌రెడ్డి, టీడీపీ సీనియర్ నాయకులు అప్పారావు, పయ్యావుల అనిల్, మాజీ డైరెక్టర్ మహేంద్ర, ఎస్ఆర్ కన్వీనర్ మాలపాటి ధనుంజయ, పయ్యావుల మోహన్‌బాబు, సోమనాథ్‌గౌడ్, కొత్తపల్లి అరుణ్, టీడీపీ బిసి సెల్ జిల్లా ఉపాధ్యక్షులు దర్గాహొన్నూరు కేశవప్ప, ఆర్గనైజర్ సెక్రెటరీ రాతింటి వన్నూరుస్వామి, జిల్లా అధికార ప్రతినిధి ఎస్‌పి నాగరాజు, నవీన్, బిసి సెల్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు సంగప్ప, మజ్జిగ నాగరాజు, గోరంట్ల వెంకటేషులు, పల్లి తిప్పేస్వామి, తెలుగు యూత్ నాయకులు కావలి ప్రభు, కావలి రాము, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

అందుబాటులో కంది విత్తనం యంఏఓ సరిత

బ్రహ్మసముద్రం, జూన్ 28 ప్రభాతవార్త : స్వల్ప కాలిక కంది పిఆర్‌జి 176 (ఉజ్వల) విత్తనాలు ప్రాంతీయ పరిశోధన స్థానంలో అందుబాటులో ఉన్నాయని అవసరం అయిన రైతులు పరిశోధనా స్థానం, సహ సంచాలకులు మల్లారెడ్డి తెలియజేశారు. దీర్ఘకాలిక కంది రకాలు, బెట్టవలన పూతరాలడం, ఆశించినంత దిగుబడి ఇవ్వని ఈ పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని పాలెం వ్యవసాయ పరిశోధనా స్థానం వారు స్వల్ప కాలిక విత్తనమైన పిఆర్‌జి 176(ఉజ్వల) రకాన్ని రూపొందించి రైతులకు అందుబాటులోకి తెచ్చారన్నారు. గత రెండు సంవత్సరముల నుంచి ఈ రకం సాగుకు ఇష్ట పడుతుండటం వల్ల అందుబాటులో తెచ్చారని పేర్కొన్నారు. పాలెంలో విత్తనాలు ఎక్కువగా ఉత్పత్తి చేసి రైతులకు అందుబాటులో ఉంచడం జరిగిందన్నారు. ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు కంది విత్తుకున్నట్టు అయితే మంచి దిగుబడి సాధజంచ వచ్చని, కావలసిన రైతులు డాక్టర్ జి.ఈశ్వర్‌రెడ్డి 8808882766, 6281121529 నెంబర్లను సంప్రదించ వచ్చునని ఏఓ సరిత రైతులకు తెలిపారు.

పౌర సరఫరాల గోడౌన్ పాయింట్‌ను ఆకస్మిక తనిఖీ చేసిన డిప్యూటీ కలెక్టర్

గోడౌన్‌ను పరిశీలిస్తున్న దృశ్యం

కంబదూరు, జూన్ 28, ప్రభాతవార్త: మండల కేంద్రంలోని పౌర సరఫరాల గోడౌన్ పాయింట్‌ను బుధవారం డిప్యూటీ కలెక్టర్ నీలమయ్య ఆకస్మికంగా తనిఖీ చేశారు. గోడౌన్‌లో ఉన్న రేషన్ నిల్వ, రికార్డ్స్ భద్రత తదితర అంశాలను పరిశీలించారు. అనంతరం డిప్యూటీ కలెక్టర్ మాట్లాడుతూ బియ్యంకార్డు కలిగిన లబ్దిదారులకు రేషన్ పంపిణీ చేసే ప్రక్రియలో ఎలాంటి పొరపాట్లు జరగకుండాచూడాలని రెవెన్యూఅధికారులకు సూచించారు. ముఖ్యంగా పేదలకు అందాల్సిన సబ్సిడి బియ్యాన్ని కర్ణాటకకు అక్రమంగా తరలిస్తున్న రేషన్ మాఫీయాకు సహకరించే అధికారులపై శాఖ పరమైన చర్యలు తీసుకుంటామని అధికారులను హెచ్చరించారు. డిప్యూటి కలెక్టర్ వెంట తహశీల్దార్‌నయాజ్ అహ్మద్, ఆర్ఐకిరణ్ తదితరులు పాల్గొన్నారు.

బసవరాజు బౌతిక కాయానికి నివాళులు అర్పించిన తెదేపా నాయకుడు

నివాళులర్పిస్తున్న దృశ్యం

డి.హిరేహాళ్ జూన్ 28 ప్రభాతవార్త : మండలంలోని పులకుర్తి గ్రామానికి చెందిన తెదేపా నాయకుడు బసవరాజు(53) గుండెపోటుతో సోమవారం రాత్రి హటన్ మరణం చెందారు. సమాచారం తెలుసుకున్న తెదేపా మండల కన్వీనర్ హనుమంతరెడ్డి మంగళవారం ఉదయం గ్రామానికి వెళ్ళి మృతుడి బౌతిక కాయానికి పూలమాలవేసి నిళాళులు అర్పించి కుటుంబ సభ్యులను పరామర్థించి ప్రగాఢ సంతాపం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ కార్యక్రమాల్లో చాలా చురుగ్గా పాల్గొనేవారని గ్రామ కమిటీ అధ్యక్షుడిగా తన సేవలను అటు పార్టీకి ఇటు గ్రామ ప్రజలకు నిస్వార్తంగా అందించారన్నారు. ఆయన హటన్ మరణం జీర్ణించుకోలేనిదని ఆయన కుటుంబానికి పార్టీ ఎల్లవేళల తోడుగా ఉంటుందని ఆయన మరణం విషయం పార్టీ పెద్దల దృష్టికి తీసుకెళ్తానని ఆయన తెలిపారు. ఇందులో స్థానికి తెదేపా నాయకులు మంజు, గూలెప్ప, ప్రకాష్, నరసింహులు పలువురు పార్టీ శ్రేణులు పాల్గొని నివాళులు అర్పించి సంతాపం తెలిపారు.

ఇంటింటికి జగనన్న సురక్ష

జగనన్న సురక్ష కార్యక్రమంలో వైకాపా నాయకుడు ఖాశీంపీర

డి.హిరేహాళ్ జూన్ 28 ప్రభాతవార్త : మండల కేంద్రంలోని కోట ప్రాంతంలో బుధవారం సచివాలయ సబ్బంది, నాయకులతో కలసి జగనన్న సురక్ష కార్యయక్రమం నిర్వహించారు. ఇందులో వైకాపా ద్వితీయ శ్రేణి నాయకుడు ఖాసీంపీర సచివాలయ సబ్బందితో కలసి ఇంటింటికి వెళ్ళి జగనన్న పథకాలు వివరించి సి.ఎం.చిత్రం ఉన్న కరపత్రం అందించారు. అనంతరం ఆయా కుటుంబాల వారితో చర్చించి మీ సమస్యలు తీర్చడానికి జగనన్న సిబ్బందిని మీ ఇళ్ళ వద్దకే పంపారని తెలిపి మీకు అవసరమైన వివిధ రకాల దృవీకరణ పత్రాలు మీ ముంగిటే ఇస్తారని ఆయన సూచించారు. సచివాలయ సిబ్బంది మీ సమస్యలు తెలుసుకుని వాటికి తక్షణ పరిష్కారం చూపాలని సి.ఎం. ఆదేశించారని సమస్యలు వారి దృష్టికి తీసుకెళ్ళాని ఆయన తెలిపారు.

గురువుల సేవకు సన్మానం

సన్మాన కార్యక్రమంలో పాల్గొన్న ఉపాధ్యాయులు, నాయకులు

డి.హిరేహాళ్ జూన్ 28 ప్రభాత వార్త : గురువుల సేవకు తమవంతు సత్కారంచేసి గురువులకు సర్పంచి, వైకాపా నాయకులు అభినందనలు తెలిపారు. బుధవారం డి.హిరేహాళ్ మండడలం గొడిసెలపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విధులు నిర్వహించి బదిలీపై వెళ్ళిని ప్రధానోపాధ్యాయురాలు, ఉపాధ్యాయ బృందంకు, బదిలీపై ఇక్కడి పాఠశాలలో విధుల్లో చేరిన ఉపాధ్యాయ బృందంకు విద్యాకమిటి ఛైర్మెన్ బోయ వన్నూరుస్వామి ఆధ్వర్యంలో ఆత్మీయ సమ్మేళనసభ పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేశారు. ఈ ఆత్మీయ సమ్మేళన కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా సర్పంచి రాళ్ళ రామలక్ష్మి, వైకాపా జెసిఎస్ కన్వీనర్ రాళ్ళ తిమ్మారెడ్డి, జిల్లా వైకాపా స్టీరింగ్ కమిటి సభ్యులు రవింద్రనాథ్‌రెడ్డి పాల్గొని ప్రధానోపాధ్యాయురాలు క్రిష్ణవేణి ఇతర ఉపాధ్యాయ బృందంను సన్మానించారు. అనంతరం జగనన్న ఆణిముత్యాలు కార్యక్రమం ద్వారా పదవ తరగతిలో మొదటి, ద్వితీయ, తృతీయ శేణిలోఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు ప్రభుత్వం అందించే ప్రోత్సాహంకు జెసిఎస్ కన్వీనర్ అదనంగా మరో రూ.3000లు అందించారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

మృతి చెందిన రాజ్‌కుమార్

హిందూపురం టౌన్, జూన్ 28 ప్రభాతవార్త : హిందూపురం రూరల్ తూముకుంట చెక్‌పోస్టు వద్ద బుధవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో రాజ్‌కుమార్ (33) అనే వ్యక్తి మృతి చెందాడు. వివరాలు ఇలా వున్నాయి. ఉత్తరప్రదేశ్ రాష్ట్రం బల్లియా జిల్లాకు చెందిన రాజ్‌కుమార్ ఇక్కడకు వలస వచ్చి గొల్లాపురం పరిశ్రమవాడలోని ఆదిశక్తి స్టీల్ ఫ్యాక్టరీలో పనిచేస్తూ కిరికెర పంచాయతీ సిరికల్చర్ కాలనీలో కుటుంబంతో కలిసి నివాసం వుంటున్నాడు. అయితే బుధవారం ఉదయం రాజ్‌కుమార్ పని ముగించుకుని పరిశ్రమ నుండి ఇంటికి వస్తుండగా మార్గమధ్యంలోని తూముకుంట చెక్‌పోస్టు వద్దకు రాగానే బెంగుళూరు వైపు నుండి వస్తున్న లారీ ఢీ కొనడంతో రాజ్‌కుమార్‌కు తీవ్ర రక్తస్రావమై అక్కడికక్కడే మృతి చెందాడు. లారీ డ్రైవర్ నిర్లక్ష్యం వల్లే ప్రమాదం జరిగిందని పోలీసులు తెలిపారు. మృతుని భార్య సునీతాదేవి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు అప్‌గ్రేడ్ సిఐ కృష్ణారెడ్డి తెలిపారు. మృతునికి భార్య, ముగ్గురు కుమార్తెలు, ఒక కుమారుడు వున్నారు.

పండ్లతోటలు పెంపకాన్ని అభివృద్ధి పరచండి, ఎంపిడిఓ

ఉపాధిహామీ సిబ్బందితో ఎంపిడిఓ దాసానాయక్

బ్రహ్మసముద్రం, జూన్ 28 ప్రభాతవార్త : మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడిఓ దాసానాయక్ ఆధ్వర్యంలో ఉపాధిహామీ పనులపై, టెక్నికల్ అసిస్టెంట్లు ఫీల్డ్ అసిస్టెంట్లుకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ తెలియజేస్తూ.. గ్రామాల్లో పండ్లతోటల పెంపకానికి రైతులతో సంప్రదించి దరఖాస్తులు స్వీకరించి హార్టికల్చర్‌ను ప్రోత్సహించాలని తెలియజేశారు. అదే విధంగా క్షేత్రస్థాయిలో కూలీల శాతంపెంచాలని తెలియజేశారు.

బదిలీ ఉపాధ్యాయులకు సన్మానం

బదిలీ ఉపాధ్యాయులకు సన్మానం చేస్తున్న దృశ్యం

కనగానపల్లి, జూన్ 28 ప్రభాతవార్త : మండలంలోని మామిళ్ల పల్లి జిల్లా పరిషత్ హైస్కూల్‌లో బుధవారం ఇటీవల స్కూల్ నుంచి బదిలీ అయిన ఉపాధ్యాయులు విజయలక్ష్మి, రామచంద్ర, సుధారాణి, వసంతిలను స్కూల్ హెచ్ఎం స్నేహలత, పూర్వపు హెచ్ఎం శంకర్‌రెడ్డి, ఉపాధ్యాయులు నాగేంద్రరెడ్డి, శివారెడ్డిని ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

గొర్రెల కాపరికి ఆర్థిక సాయం అందజేత

- కురుబ యూత్ సంఘం నాయకులు

గొర్రెల కాపరికి ఆర్థిక సాయం అందిస్తున్న కురుబ యూత్ నాయకులు

కనగానపల్లి, జూన్ 28 ప్రభాతవార్త : కురుబ యువజన సంఘం ఆధ్వర్యంలో బత్తలపల్లి మండలం పొట్లమర్తి గ్రామానికి చెందిన గొర్రెల కాపరి బిల్లే నాగార్జునకు చెందిన గొర్రె పిల్లలు ఇటీవల కుక్కల దాడిలో మృతి చెందాయి. నాగార్జున పేద గొర్రెలకాపరి కావడం తో కురుబ సంఘం సహకారంతో గొర్రెల కాపరి గ్రామానికి వెళ్ళి బుధవారం జిల్లా కురుబ యూత్ నాయకులు సేకరించిన విరాళాలను 26వేల 500 రూపాయలు గ్రామ పెద్దల సమక్షంలో గొర్రెల కాపరి బిల్లే నాగార్జునకు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ.. గొర్రెల కాపరి బిల్లే నాగార్జున గొర్రె పిల్లలు చనిపోవడంతో దాదాపు 2 లక్షల రూపాయలు దాకా నష్టం వాటిల్లిందని కాపరిని ఆదుకోవాలనే ఉద్దేశ్యంతో సంఘం తరుపున విరాళాలు సేకరించి అందించామన్నారు. ఈ కార్యక్రమంలో పామాల రాజశేఖర్, చెలిమి గురుమూర్తి, కోనాపురం ఎంపిటిసి పామాల వినోద్, గవ్వల మంజు, హరి, కురుబ యువజన సంఘం, నాయకులు పాల్గొన్నారు.

ఐసిడిఎస్‌కు బడ్జెట్ పెంచాలి

-అంగన్‌వాడీల సమస్యలపై కలెక్టర్ కార్యాలయం వద్ద జరిగే ధర్నాను విజయవంతం చేయండి - సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు అచ్యుత్ ప్రసాద్

సిడిపిఓ లక్ష్మి ప్రసన్నకి వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

కళ్యాణదుర్గం టౌన్, జూన్ 28 ప్రభాతవార్త : పట్టణంలో స్థానిక ఐసిడిఎస్ కార్యాలయంలో అంగన్‌వాడీ సమస్యలు పరిష్కరించాలని సిడిపిఓ లక్ష్మి ప్రసన్నకి సిఐటియు నాయకులు అంగన్‌వాడీలు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు అచ్యుత్ ప్రసాద్ మాట్లాడుతూ.. రాష్ట్ర వ్యాప్తంగా అంగన్‌వాడీ కార్యకర్తలు సమస్యల పరిష్కారానికై జులై 10, 11 తేదీల్లో అనంతపురం కలెక్టర్ కార్యాలయం వద్ద 36 గంటల ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని, ప్రధానంగా జగన్‌మోహన్‌రెడ్డి ప్రతిపక్ష నేతగా ఉన్నప్పుడు ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలని అనేక సార్లు తెలియజేసినా స్పందించ లేదన్నారు. దీంతో అంగన్‌వాడీలు రాష్ట్ర వ్యాప్తంగా అన్ని కలెక్టర్ కార్యాలయాల వద్ద ఆందోళన చేయడానికి సిద్ధం అయ్యారన్నారు. అలాగే అంగన్‌వాడీలకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీ తెలంగాణ కంటే అదనంగా వేతనాలు ఇవ్వాలి, ఐసిడిఎస్‌కు బడ్జెట్ పెంచాలి, సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం గ్రాడ్యుటీ ఇవ్వాలని, రిటైర్‌మెంట్ బెనిఫిట్ 5 లక్షలు ఇవ్వాలని, సంక్షేమ పథకాలను వర్తింపచేయాలని, 300 జనాభా దాటిన మినీ సెంటర్లను మెయిన్ సెంటర్లుగా మార్చాలి తదతర డిమాండ్‌ను చేయనున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాతక్క, సెక్టార్ లీడర్స్ రాధ, గోవిందమ్మ, వరలక్ష్మి, లక్ష్మి, తులసి, దేవమ్మ, లక్ష్మి పాల్గొన్నారు.

పుస్తకాలు పంపిణీ

పుస్తకాలు పంపిణీ చేస్తున్న దృశ్యం

అగళి, జూన్ 28 ప్రభాతవార్త : అగళి ఆదర్శ పాఠశాలలో ప్రిన్సిపాల్ చక్రధర్ పంపిణీ చేశారు. అదే విధంగా ఇదే సమావేశంలో అమ్మఒడి కింద ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి తల్లుల ఖాతాల్లోకి డబ్బులు విడుదల చేస్తున్న దృశ్యాలను చూపించే ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ.. ప్రభుత్వం

03ATP27_03ATP27.qxd 28-06-2023 PM 10:54 Page 1

స్వానిధి యోజన పథకం ద్వారా నగరంలో అమలు జరుగుతున్న కార్యక్రమాలపై సమావేశం

కార్యక్రమంలో మాట్లాడుతున్న కమిషనర్ రమణారెడ్డి

అనంతపురం, జూన్ 28 ప్రభాతవార్త

నగరపాలక సంస్థ కమిషనర్ జి.రమణరెడ్డి అధ్యక్షతన ప్రధానమంత్రి స్వానిధి యోజన పథకం ద్వారా నగరంలో అమలు జరుగుతున్న కార్యక్రమాలపై సమావేశం ఏర్పాటు చేశారు. స్వానిధి కార్యక్రమం ద్వారా 2018లో నగరంలో వీధుల్లో వ్యాపారం చేస్తున్న వారిని గుర్తించి వారి వివరములు నమోదు చేసుకుని, వారికి ఆర్థిక స్వావలంభన కల్గించు ఉద్దేశ్యంతో బ్యాంకుతో వారిని అనుసంధానం చేయించి, నగరంలో వీధులలో వ్యాపారం నిర్వహిస్తున్న వారికి బ్యాంకుల ద్వారా రుణాలు మంజూరు చేయడం జరిగింది. వారిలో మొదటి విడత కింద సక్రమంగా చెల్లించిన వారికి రెండవ విడత కింద 20వేలు, మూడో విడత కింద 30 నుంచి 50వేలు మంజూరు చేయడం జరుగుతుందని ప్రాజెక్టు బ్యాంకింగ్ కోఆర్డినేటర్ సి.కాటమయ్య తెలియజేశారు. ఈ సమావేశంలో కమిషనర్‌తోపాటు కార్యదర్శి సంగం శ్రీనివాసులు, గ్రాఫిక్ సర్కిల్ ఇన్స్‌పెక్టర్ వెంకట్‌నాయక్, ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంకు మెయిన్ బ్రాంచ్ మేనేజర్ ప్రశాంత్‌కుమార్, ఫుడ్ కార్పోరేషన్ ఆఫీసర్ పి.తస్లీమ్, టిపిఓ విశ్వజ్యోతి, సియంయంశ్రీనివాసరెడ్డి, వీధి విక్రయదారులు, మెప్మా కమ్యునిటీ ఆర్గనైజర్లు, పట్టణ సామాఖ్య పాలక వర్గ సభ్యులు, స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి శ్రీనివాసులు పాల్గొన్నారు.

వైఎస్ఆర్ సురక్షను ప్రజలు సద్వినియోగం చేసుకోండి

కార్పోరేటర్ మీనాక్షమ్మ

అనంతపురం సిటీ, జూన్ 28 ప్రభాతవార్త

జగనన్న సురక్షపై సర్వే నిర్వహిస్తున్న కార్పోరేటర్ మీనాక్షమ్మ

వైఎస్ఆర్ సురక్ష పథకం లబ్దిదారులకు వరమని దానిని సద్వినియోగం చేసుకోవాలని కార్పోరేటర్ మీనాక్షమ్మ సూరించారు. నగరంలోని 26వ డివిజన్‌లో వైఎస్ఆర్ సురక్ష కార్యక్రమంలో భాగంగా ఇంటింటికీ వెళ్లి అర్హత ఉండి సంక్షేమ పథకాలు అందని లబ్దిదారులు ఎవరైనా ఉన్నారా అని ఆరాతీశారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించాలన్నదే లక్ష్యంగా పని చేస్తున్నారన్నారు. సాంకేతిక కారణాల వల్ల ఎవరైనా అర్హులకు సంక్షేమ పథకాలు అందకుంటే జగనన్న సురక్ష కార్యక్రమంలో ఆయా సమస్యలకు పరిష్కారం చూపే దిశగా చర్యలు చేపడుతున్నారన్నారు. వీటితోపాటు పలు రకాల సర్టిఫికెట్లను ఉచితంగా అందిస్తారని ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అదే విధంగా వాలెంటీర్లు, గృహ సారథులు, సచివాలయ సిబ్బందికూడా ప్రతి ఇంటికీ వెళ్లాలని ఆమె ఈ సందర్భంగా సూచించారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు నాగార్జునరెడ్డి,ఓబులపతి, రామకృష్ణ, వెంకటరెడ్డి, కొండన్నతోపాటు సచివాలయ సెక్రెటరీలు, గృహ సారథులు పాల్గొన్నారు.

జగనన్న అమ్మఒడి బడుగు బలహీన వర్గాల నిరుపేద విద్యార్థులకు బంగారు భవిష్యత్తు

- డ్రాపౌట్స్ తగ్గాయి.. ఎపి వైఎస్ఆర్ టిఎఫ్ నేతలు

అనంతపురం న్యూటౌన్, జూన్ 28 ప్రభాతవార్త

ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌హోహన్‌రెడ్డి పార్వతీపురం మన్యం జిల్లా కురుసాంలో బటన్ నొక్కి వరుసగా నాలుగో ఏడాది 2022-23 విద్యా సంవత్సరానికి జగనన్న అమ్మఒడి ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా 42,61,965 మంది తల్లుల ఖాతాల్లో రూ.6,392.94 కోట్లు జమ చేశారు. తద్వారా 1 నుంచి ఇంటర్‌వరకు చదువుతున్న 83,15,341 మంది విద్యార్థులకు లబ్ది చేకూరుతుంది. ఆంధ్రప్రదేశ్ వైఎస్ఆర్ టీచర్స్ ఫెడరేషన్ వ్యవస్థాపకుడు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ఓబుళపతి, రాష్ట్ర గౌరవ అధ్యక్షులు హెచ్.గిరిధర్‌రెడ్డి, రాష్ట్ర కోశాధికారి వి.రాజమోహన్‌రెడ్డి, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ టి.వి.రమణారెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు చల్లాప్రసాద్‌రెడ్డి, సురేష్‌కుమార్, విశ్వనాథ్‌రెడ్డి, రాష్ట్ర కార్యదర్శిలు కె.ఓబుళపతి తదితరులు తెలిపారు.

ముస్లిం సోదరులకు బక్రీదు శుభాకాంక్షలు

అనంతపురం న్యూటౌన్, జూన్ 28 ప్రభాతవార్త

జిల్లాలోని యావన్మంది ముస్లిం ప్రజలు బక్రీదు పండుగను ఘనంగా జరుపుకోవాలని కలెక్టర్, జిల్లా మెజిస్ట్రేట్ ఆకాంక్షించి ప్రతి ఒక్కరూ సుఖసంతోషాలతో పండగను జరుపుకోవాలని శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా పలు సూచనలు చేశారు. బక్రీద్ పండుగ నమాజ్ ఈద్గా మైదానంలో, బహిరంగ ప్రదేశాలలో చేసుకోవచ్చు. కోవిడ్ జాగ్రత్తలు, నియమాలు మాస్క్ ధరించడం,శానిటైజర్ వాడడం, భౌతిక దూరాన్ని పాటిస్తూ నియమాలను అనుసరిస్తూ తమ తమ మస్జీద్‌లలో నమోదు చేయుటకు ప్రభుత్వం అనుమతి ఇచ్చిందన్నారు. వీటితోపాటు పలు సూచనలు చేశారు.

నేడు అంబేద్కర్ గురుకులాల్లో సీట్లకు కౌన్సిలింగ్

అనంతపురం న్యూటౌన్, జూన్ 28 ప్రభాతవార్త

అనంతపురం జిల్లాలో ఉన్న ఆంధ్రప్రదేశ్ సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాలలో ఆర్ట్స్ జూనియర్ కళాశాలలు కురుగుట,నల్లమాడ, బ్రహ్మసముద్రం, ఉరవకొండలో ఉన్న సీఈసీ, హెచ్ఈసి, ఎంఇసి గ్రూపులలో చేరేందుకు ప్రవేశ పరీక్ష రాసిన బాలికలు ఇంత వరకు ఏ కళాశాలలో అడ్మిషన్ కాని వారికి ప్రవేశ పరీక్ష మెరిట్ ఆధారంగా ఈ నెల 30న కురుగుంట కళాశాల/పాఠశాలలో కౌన్సిలింగ్ నిర్వహించబడునని డిసిఓ మురళీకృష్ణ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షల్లో, కంపార్ట్‌మెంట్‌లో పాస్ అయిన విద్యార్థులకు అవకాశం లేదన్నారు. మార్చి-2023 ఇంటర్మీడియెట్ పబ్లిక్ పరీక్షల్లో పాసైన విద్యార్థినీలకు మాత్రమే కౌన్సిలింగ్ జరుపబడును. ఆర్ట్స్ గ్రూపులో ఆసక్తిగల విద్యార్థినులు మాత్రమే కౌన్సిలింగ్‌కి హాజరు కావాలని తెలియజేశారు.

అదనపు పోలీస్‌స్టేషన్లు ఏర్పాటు చేయాలి

- కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ సమన్వయ కర్త పిఎస్.అహ్మద్ హుస్సేన్

కదిరి, జూన్ 28 ప్రభాతవార్త

ఎస్‌పి మాధవరెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న కాంగ్రెస్ పార్టీ నేతలు

కదిరి పట్టణంలో అదనపు పోలీస్‌స్టేషన్లు ఏర్పాటు చేయాలని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ సమన్వయ కర్త పిఎస్ అహ్మద్ బుధవారం ఎస్‌పి మాధవ రెడ్డిని కలిసి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కదిరి పట్టణం రోజురోజుకు విస్తరణ, జనాభా పెరుగుతుండటంతో మహిళా పోలీస్ స్టేషన్‌తోపాటు ట్రాఫిక్, రెండవ పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేయాలని ఎస్‌పి మాధవరెడ్డి దృష్టికి తీసుకెళ్లమన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నిందితులను కటినంగా శిక్షించాలని కోరుతూ

- జులై 2న గురుకుల పాఠశాల బంద్‌కు విహెచ్‌పిఎస్ ఎంఆర్‌పిఎస్ పిలుపు

మాట్లాడుతున్న విహెచ్‌పిఎస్, ఎమ్మార్పిఎస్ నాయకులు

అనంతపురం న్యూటౌన్, జూన్ 28 ప్రభాతవార్త

అనంతపురం జిల్లా ఉరవకొండ నియోజకవర్గం ఉరవకొండ బాలికల గురుకుల పాఠశాలలో అభం శుభం తెలియని ఎనిమిదో తరగతి చదువుతున్న దళిత విద్యార్థిని అక్కడే పని చేస్తున్న సిబ్బంది సహకారంతో బయట వ్యక్తి ద్వారా అత్యాచారం జరగడం జరిగిందని తక్షణమే ఇటువంటి వాటిని భవిష్యత్తులో పునరావృతం కాకుండా జాగ్రత్త చర్యలు తీసుకోవాలని గతంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ పనిచేసిన ప్రిన్సిపాల్‌ను సిబ్బందిని సస్పెండ్ చేయాలని అత్యాచార నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో విహెచ్‌పిఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి పెద్దన్న ఉమ్మడి జిల్లా ఉపాధ్యక్షులు రాజు, ఎమ్మార్పిఎస్ మండల అధ్యక్షులు పాల ఈశ్వరయ్య, శివయ్య, సిద్దయ్య, ఆంజినేయులు తదితరులు పాల్గొన్నారు.

డీఈఓ కార్యాలయం ముందు ధర్నా

నిరసన వ్యక్తం చేస్తున్న విద్యార్థి సంఘం నేతలు

అనంతపురం న్యూటౌన్, జూన్ 28 ప్రభాతవార్త

ప్రగతి శీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో అనంతపురం జిల్లా డీఈఓ కార్యాలయం ముందు బుధవారం ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి జి.వీరేంద్రప్రసాద్, జిల్లా కోశాధికారి బండారు శంకర్ మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలను పరిరక్షించాలి, ప్రైవేట్ కార్పోరేట్ పాఠశాలల ఫీజుల దోపిడిని అరికట్టాలని కోరారు. రాష్ట్ర వ్యాప్తంగా ఖాళీగా ఉన్న 50,677 ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం నేతలు పాల్గొన్నారు.

రాష్ట్రాన్ని అందకారంలోకి నెడుతున్న జగన్మోహన్‌రెడ్డి

- పెంచిన విద్యుత్ చార్జీలను తగ్గించాలని జనసేనపార్టీ డిమాండ్

పామిడి, జూన్ 28 ప్రభాతవార్త

విద్యుత్ చార్జీలను తగ్గించాలని విన్నవిస్తున్న జనసేనపార్టీ నాయకులు

నియంతలా వ్యవహరిస్తున్న ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి రాష్ట్రాన్ని అందకారంలోకి నెడుతున్నారని జనసేనపార్టీ మండల అధ్యక్షులు ధనుంజయ ధ్వజమెత్తారు. పెంచిన విధ్యుత్ చార్జీలను వెంటనే తగ్గించాలని, పామిడిలో శిథిలావస్థకు చేరిన విధ్యుత్ స్తంభాలను తొలగించి వాటి స్థానంలో నూతన స్తంభాలను నెలకొల్పాలని బుధవారం జనసేనపార్టీ నాయకులు ఏపిఎస్పీడీసీఎల్ కార్యాలయానికి చేరుకుని అక్కడున్న అధికారికి వినతీపత్రాన్ని అందజేశారు. ఈసందర్భంగా ధనుంజయ మాట్లాడుతూ ఆకాశాన్ని అంటుతున్న నిత్యవసర ధరలు, పెట్రోల్, డీజల్, వంటగ్యాస్ ధరలను నియంత్రించకుండా నిర్లక్ష విధానాలను అవలంభిస్తున్న ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి విధ్యుత్ చార్జీలను పెంచుతూ ప్రజలపై మరింత భారాన్ని మోపుతున్నారని ఆరోపించారు. ఈకార్యక్రమంలో జనసేనపార్టీ నాయకులు ఖాజావలి, అనీల్‌కుమార్, భాస్కర్‌గౌడ్, రాము, అబ్దుల్, జగధీష్, వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారమే జగనన్న సురక్ష లక్ష్యం

- దేవరపల్లిలో జగనన్న సురక్షపై ఈఓఆర్‌డి శశికళ సమావేశం

పామిడి, జూన్ 28 ప్రభాతవార్త

సచివాలయ తనిఖీలో ఉద్యోగులతో మాట్లాడుతున్న ఈఓఆర్‌డి శశికళ

సమస్యల పరిష్కారమే జగనన్న సురక్ష లక్ష్యం అని ఈఓఆర్‌డి శశికళ పేర్కొన్నారు. మండల పరిదిలోని దేవరపల్లిలో బుధవారం జగనన్న సురక్ష కార్యక్రమంపై వాలంటరీలు, సచివాలయ ఉద్యోగులతో ఈఓఆర్‌డి శశికళ సమావేశాన్ని నిర్వహించారు. గ్రామ, వార్డు సచివాలయాల పరిదిలో నెల రోజులపాటు ప్రతి ఇంటిని సందర్శించి అక్కడి సమస్యలకు పరిష్కారం చూపించటం కోసం ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న జగనన్న సురక్ష లక్ష్యమని తెలిపారు. జగనన్న సురక్ష ద్వారా 11 రకాల సర్వీసులను ఎలాంటి ఫీజు లేకుండానే ఉచితంగా అందించేలా చర్యలు తీసుకోవాలని వివరించారు. జగనన్నకు చెబుదాం కార్యక్రమాన్ని మరింత ముందుకు తీసుకెళ్తూ జగనన్న సురక్షను విజయవంతం చేయాలని కృషి చేయాలని కోరారు.

ఆకస్మిక తనిఖీ: మండల పరిదిలోని జి.కొట్టాల గ్రామ సచివాయాన్ని ఈఓఆర్‌డి శశికళ ఆకస్మిక తనిఖీ చేశారు. ఉద్యోగులు విధులకు సమయపాలన పాటించాలని విధుల పట్ల నిర్లక్ష్యాన్ని ప్రదర్శిస్తే చర్యలు తప్పవన్నారు. విఆర్ఓ వెంకటరాముడు, వాలంటరీలు, సచివాలయ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

4 నుంచి ఎఐఎస్ఎఫ్ రాయలసీమ జిల్లాల విద్యా, వైజ్ఞానిక రాజకీయ శిక్షణ తరగతులు

అనంతపురం న్యూటౌన్, జూన్ 28 ప్రభాతవార్త

అఖిల భారత విద్యార్థి సమైక్య ఏఐఎస్ఎఫ్ రాయలసీమ జిల్లాల విద్యా, వైజ్ఞానిక రాజకీయ శిక్షణ తరగతులు కర్నూలు జిల్లాలోని మంత్రాలయంలో జులై 4, 5, 6 తేదీల్లో జరుగుతున్నాయని, శిక్షణ తరగతుల కరపత్రాలను అనంతపురం నగరంలోని నీలం రాజశేఖర్‌రెడ్డి భవనంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శిలు ఇ.కుళ్లాయిస్వామి, జి.చిరంజీవిలు విడదుల చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రధాని నరేంద్రమోదీ ప్రభుత్వం నూతన జాతీయ విద్యా విధానం తీసుకువచ్చి విద్యను ప్రైవేటీకరణ, కార్పోరేటీకరణ కాషాయికరణ చేయడానికి కుట్ర చేస్తున్నారన్నారు. విద్యార్థులకు స్ఫూర్తిగా భగత్ సింగ్ అంబేద్కర్ వంటి జీవిత చరిత్రలను పాఠ్యాంశాల నుంచి తొలగించి పాఠ్యాంశాల్లో చేర్చి దేశ చరిత్రను వక్రీకరిస్తున్నారని వారు మండి పడ్డారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నగర కార్యదర్శి రమణయ్య, ఆర్గనైజింగ్ కార్యదర్శి ఉమా మహేష్ నాయకులు మంజు, చందు, బాషా, జగదీష్‌కుమార్, కార్తిక్, దినేష్, అశోక్ పాల్గొన్నారు.

ఉపాది హామీ ఏపిఓగా శ్రీదేవి

శింగనమల, జూన్ 28 ప్రభాతవార్త

మండలకేంద్రంలోని గ్రామీణ ఉపాధిహామీ పథకం ఏపిఓగా శ్రీదేవి బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఇక్కడ పని చేస్తున్న ఏపీఓ శ్రీనివాసులు బదిలీపై వెళ్లగా బుక్కరాయ సముద్రం మండలంలో ఏపిఓగా విధులు నిర్వహిస్తున్న శ్రీదేవి సాధారణ బదిలీల్లో భాగంగా శింగనమల ఏపిఓగా బాధ్యతలు స్వీకరించారు.

కూరగాయలు నిత్యావసర ధరలు తగ్గించాలి

- ఐద్వా సిపిఎం ఆధ్వర్యంలో కూరగాలయతో నిరసన

నిరసన తెలియజేస్తున్న దృశ్యం

అనంతపురం అర్బన్, జూన్ 28 ప్రభాతవార్త

నిత్యావసర సరుకుల ధరలు, కూరగాయల ధరలు తగ్గించాలని సిపిఎం, ఐద్వా నాయకులు డిమాండ్ చేశారు. బుధవారం కూరగాయల ధరలు తగ్గించాలని సిపిఎం, ఐద్వా ఆధ్వర ంయలో టవర్‌క్లాక్ వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు. కూరగాయలు మెడలో తగిలించుకుని, పల్లెంలో టమోటాలు మిరపకాయలు, కూరగాయలు పెట్టి నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐద్వా వి.సావిత్రి, సిపిఎం నగర 1వ కమిటీ కార్యదర్శి వి.రామిరెడ్డి, జిల్లా నాయకులు ముస్కిన్, వెంకటనారాయణ, నగర కమిటీ నాయకులు ప్రకాష్, వలి, మసూద్ తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఐద్వారా రాష్ట్ర కోశాధికారి వి.సావిత్రి మాట్లాడుతూ.. కూరగాయలు, నిత్యావసర ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయని తెలిపారు. ఏమి కొనాలన్నా రూ.100 పై బడి ధరలు ఉన్నాయని తెలిపారు. సిపిఎం నగర కార్యదర్శి రామిరెడ్డి మాట్లాడుతూ.. రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని సిపిఎం ఆధ్వర్యంలో ధర్నాలు చేపట్టామని గుర్తు చేశారు. రైతులకు మాత్రం గిట్టుబాటు ధర కల్పించిన ప్రభుత్వం ప్రజలపై భారాలు పడేలా ధరలు పెరుగుతున్నా అదుపు చేయడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు లక్ష్మినరసమ్మ, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శిలు బాలకృష్ణ, నరసింహారెడ్డి, ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి పరమేష్, భగత్ సింగ్ ఆటో యూనియన్ నాయకులు ఎన్టీఆర్ శీనా, ఐద్వా నాయకులు పర్యాభి, లక్ష్మి, భాగ్యమ్మ , హేమంత్, పార్వతి, నాయకులు ఎస్కే మహ్మద్, శర్మాస్, రాజు తదితరులు పాల్గొన్నారు.

బస్సు యాత్రలో పాల్గొన్న నాయకులు

బస్సు యాత్రలో పాల్గొన్న అనంతపురం అర్బన్ ముఖ్య నాయకులు

అనంతపురం అర్బన్, జూన్ 28 ప్రభాతవార్త

నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు అనంతపురం ఉమ్మడి జిల్లాలో గత 23వ తేదిన కదిరిలో ప్రారంభమైన బస్సు యాత్ర నేటికి మూడు రోజులు పూర్తి అయిన ప్రతి చోట ప్రజలు నాయకులు బస్సు యాత్రకు బ్రహ్మరథం పట్టినారు. అందులో భాగంగా అనంతపురం నియోజకవర్గం ఇన్‌చార్జ్ ప్రభాకర్‌చౌదరి సూచనల మేరకు రాయదుర్గం నియోజకవర్గంలో బుధవారం జరుగుతున్న బస్సు యాత్రలో రాష్ట్ర కార్యదర్శి ఆదినారాయణ, జిల్లా అధికార ప్రతినిధి సరిపూటి రమణ, నారాయణస్వామి యాదవ్,జిల్లా ఉపాధ్యక్షులునాగరాజు, జిల్లా కార్యదర్శి నిర్వహక కార్యదర్శి కృష్ణకుమార్, రాష్ట్ర బెస్త సాధికార కార్యవర్గ సభ్యులు మెకా షణ్ముఖ నాయకులు కూచి హరి మణికంట బాబు పూల బాషా, శిరీశాల రాంబాబు, యన్.బి.కె.నారాయణస్వామి, సుధాకర్‌నాయుడు, బిటెక్ దాదు, కుళ్లాయప్ప, సున్నం శ్రీనివాస్, వడ్డే పరుశురామ్, చిర్రోళ్ల రామాంజి, రవి నాయుడు, బోయ రవి తదతరులు పాల్గొన్నారు.

మత్స్యకారులు జాగ్రత్తలు తీసుకోవాలి

- సంఘం సభ్యులందరూ ప్రతి సంవత్సరం ఇన్సురెన్స్ రెన్యూవల్ చేయించుకోవాలి - ఫిషరీష్ డిడి శాంతి

నిండు కుండలా ఉన్న శింగనమల చెరువు

శింగనమల, జూన్ 28 ప్రభాతవార్త

మండలకేంద్రంలోని శ్రీ రంగనాయకుల చెరువులో చేపల వేటకు వెళ్లే మత్స్యకారులందరూ తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఫిషరీష్‌డిడి శాంతి తెలిపారు. ఇటీవల తీవ్ర గాలులకు బోటు బోల్తా పడిన ఘటనలో ముగ్గురు మత్స్యకారులు తోటి మత్స్యకారులు స్పందించి ఒడ్డుకు తీసుకొచ్చిన ఘటన జరిగింది. దీనిపై ప్రభాతవార్త ఫిషరీష్ డిడిని సంప్రదించగా ఆమె మాట్లాడుతూ.. శింగనమల చెరువులో నీరు అధికంగా ఉన్నందున చేపల వేటకు వెళ్లే మత్స్యకారులు తగిన జాగ్రత్తలు తీసుకుని చేపల వేటకు వెళ్లాలని, సంఘం సభ్యులు అందరూ ప్రతి సంవత్సరం ఇన్సురెన్స్ రెన్యూవల్ చేయించుకోవాలని, సభ్యులందరికీ వైఎస్ఆర్ భీమా పథకం కింద రూ.5 లక్షలు, లేబర్ డిపార్ట్‌మెంట్ ద్వారా 5 లక్షలు ఇన్సురెన్స్ ఉంటుందని, కావున ప్రతి ఒక్కరూ సంత్సరానికి ఒకసారి రెన్యూవల్ చేయించుకోవాలని, అనదికారికంగా చెరువులో ఎవరైనా చేపలు పట్టే వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇప్పటి వరకు ఎవరైనా ఇన్సురెన్స్ చేయించుకోకుంటే వెంటనే చేయించుకోవాలని ఆమె సూచించారు.

రైతులు తప్పనిసరిగా ఇకెవైసి చేయించుకోవాలి

- మండల ఏఓ అన్వేష్‌కుమార్

అన్వేష్‌కుమార్

శింగనమల, జూన్ 28 ప్రభాతవార్త

గత ఖరీఫ్, రబీ సీజన్‌లో పంట నమోదు చేయించి ఇకెవైసి చేయించి, వారి జాబితా రైతు భరోసా కేంద్రాల్లో పెట్టడం జరిగిందని, మండల వ్యవసాయ అధికారి అన్వేష్‌కుమార్ తెలిపారు. బుధవారం ఆయన పత్రిక ప్రకటన విడుదల చేస్తూ ఈకెవైసి పూర్తి అయిన రైతులకు మాత్రమే జులై నెలలో పిఎం కిసాన్ నగదు జమ చేయబడుతుందని, చేయని వారికి జమా కాదని కావున రైతులు వారివారి రైతు భరోసా కేంద్రాల్లో తమ వ్యవసాయ సిబ్బందిని కలిసి తక్షణమే ఈకెవైసి చేయించుకోవాలన్నారు. వెస్ట్ నర్సాపురంరైతులు కల్లుమడి రైతు భరోసా వ్యవసాయ సిబ్బంది అయిన విహెచ్ఎ నవీన్‌ను ఆకులేడు రైతు భరోసా కేంద్రానికి చెందిన బండమీద పల్లి రైతు భరోసా కేంద్రానికి చెందిన రైతులు అమరేష్‌ను కలిసి ఇకెవైసి చేయించుకోవాలని, ఇకెవైసి గడువు జూన్ 30 తెది వరకు కలదని ఆయన తెలిపారు.

అనంతపురం రూరల్ సబ్ రిజిస్ట్రార్ బాధ్యతలు స్వీకరణ

నూతన సబ్ రిజిస్టర్ వెంకటనారాయణ

అనంతపురం న్యూటౌన్, జూన్ 28 ప్రభాతవార్త

అనంతపురం రూరల్ సబ్ రిజిస్ట్రార్‌గా వెంకటనారాయణ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ యన గ్రేడ్-1 సబ్ రిజిస్ట్రార్‌గా గతంలో బుక్కపట్నం, కడప, కర్నూలు తదితర ప్రాంతాలలో విధులు నిర్వర్తించారు.

తాగునీటి సమస్య తలెత్తకుండా చర్యలు

- సర్పంచ్ శివశంకర్,ఎంఆర్‌పిఎస్ నాయకుడు రమణ.

అనంతపురం రూరల్, జూన్28ప్రభాతవార్త:

తాగునీటీ బోరును ప్రారంభిస్తున్న సర్పంచ్ శివశంకర్,ఎంఆర్‌పిఎస్ నాయకుడు రమణ

అనంత రూరల్ మండలం చిన్నంపల్లి పంచాయితీ రమణ కోట్టాలలో నివసించే ప్రజలు ఎవరు తాగునీటీ సమస్యతో ఇబ్బందులు పడకుడదనే ఉద్యశ్యంతో తగు చర్యలు తీసుకుంటున్నమని చిన్నంపల్లిసర్పంచ్ శివశంకర్.ఎంఆర్‌పిఎస్ నాయకుడు రమణ పేర్కొన్నారు. చిన్నంపల్లి పంచాయితీ రమణ కోట్టాలలో గల తాగునీరు బోరు చెడిపోవడంతో ఆ విషయంను ఎంఆర్‌పిఎస్ నాయకుడు రమణ,కాలనీ ప్రజలు సర్పంచ్‌కు తెలపడంతో ఆయన వెంటనే చెడిపోయిన బోరును శుభ్రం చేయించి, నూతన మోటర్‌ను ఏర్పాటు చేయడంతో పాటు పైపులైన్ చేయించి కాలనీ ప్రజలకు తాగునీటి సమస్యలేకుండా పరిష్కరించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ పంచాయితీలో తాగునీటి సమస్య ఎక్కడా తలెత్తకుండా తగుచర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. పంచాయితీలోని రమణ కోట్టాలలో బోరు చెడిపోయి తాగునీరు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలియడంతో వెంటనే బోరు శుభ్రం చేయించి నూతన బోర్‌ను ఏర్పాటు చేయడంతో పాటు పైపులైన్ పనులు చేసి ప్రజలకు తాగు నీటీ సమస్య లేకుండా చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఎంఆర్‌పిఎస్ నాయకుడు రమణ మాట్లాడుతూ కాలనీ ఏర్పాడి 8 సంవత్సరాలు గడుస్తున్న ఇంతవరకు ఏ సర్పంచ్‌గాని,పంచాయితీ కార్యదర్శిగాని కాలనీ అభివృద్ధికి ముందుకురాలేదని ఇప్పుడు చిన్నంపల్లి సర్పంచ్‌గా గెలిచిన శివశంకర్ మాత్రం కాలనీలో ఏచిన్న సమస్యలు వచ్చిన వాటిన పరిష్కరిస్తు కాలనీ అభివృద్ధికి పాటుపడడంజరుగుతుందన్నారు. తాగునీటీ సమస్య పరిష్కరించిన సర్పంచ్‌కు కాలనీ ప్రజలందరు కృతజ్ఞతాలు తెలియజేశారు.

జగనన్న సురక్షపై దిశ నిర్దేశం

- రాప్తాడు ఎంపిపి చిట్రెడ్డి జయలక్ష్మి సత్యనారాయణరెడ్డి

జగనన్న సురక్ష పైథకంపై మాట్లాడుతున్న ఎంపిపి

రాప్తాడు, జూన్ 28 ప్రభాతవార్త

రాప్తాడు ఎమ్మెల్యే ఆదేశాల మేరకు.. మండల పరిధిలోని బొమ్మేపర్తి గ్రామ సచివాలయంలో రాప్తాడు ఎంపిపి చిట్రెడ్డి జయలక్ష్మి సత్యనారాయణరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ఎంపిపి సచివాలయ ఉద్యోగులు, గ్రామ వాలెంటీర్లకు జగనన్న సురక్ష కార్యక్రమంపై దిశ నిర్దేశం చేశారు. ఈ సమావేశాన్ని ఉద్దేశించి ఎంపిపి మాట్లాడుతూ.. వివిధ పథకాలకు అర్హత కలిగిన లబ్దిదారుల పేర్లను ఇంటింటికీ వెళ్లి సేకరించాలని చెప్పారు. మండల కమిటీల పర్యవేక్షణలో ఆయా లబ్దిదారుల నుంచి దరఖాస్తులు స్వీకరించాలన్నారు. ప్రజలకు పథకం యొక్క విధి విధానాలు పూర్తిగా చదివి అర్థం అయ్యేలా వివరించాలన్నారు. జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ఒక ఉద్యమంలా భావించి విజయవంతం చేయాలని ఈసందర్భంగా ఎంపిపి అధికారులను, గ్రామ వాలెంటీర్లను కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ సాల్మన్‌రాజ్, సచివాలయ స్బింది, గ్రామ వాలెంటీర్లు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

జయహో వారాహి విజయయాత్ర

-జనసేన పార్టీ నగర కార్యదర్శి వడ్డే వెంకటేష్

వడ్డే వెంకటేష్

అనంతపురం అర్బన్, జూన్ 28 ప్రభాతవార్త

ప్రజా సమస్యలను ప్రస్తావిస్తూ.. ప్రభుత్వ అసమర్థతను తూర్బార బడుతూ.. జనసేన అధ్యక్షులు పవన్‌కళ్యాన్ వారాహి వాహనంపై చేపట్టిన తొలి విడత యాత్ర విజయవంతం కావడం శుభ పరిణామమని జనసేన నగర

04ATP13_04ATP13.qxd 28-06-2023 PM 10:47 Page 1

జర్నలిస్టుపై దాడి అమానుషం

- సామకోటి ఆదినారాయణ

సామకోటి ఆదినారాయణ

బుక్కపట్నంరూరల్, జూన్ 28, ప్రభాతవార్త

ప్రజా సమస్యలను చిత్రీకరించేందుకు వెళ్ళిన టివి 99 ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టు నరసింహమూర్తిపై మారాల ఫీల్డ్ అసిస్టెంట్ ఓ వైసిపి నేత ప్రోద్బలంతో దాడికి పాల్పడడం అమానుషమని శ్రీసత్యసాయి జిల్లా తెదేపా కార్యదర్శి సామకోటి ఆదినారాయణ తీవ్రంగా ఖండించారు. కత్తికన్న కలం గొప్పదని, పత్రిక విలేకరులు, జర్నలిస్టుల రాతలపై ఖండించాలే కానీ, భౌతిక దాడులకు దిగడం దుర్మార్గమన్నారు. ఆ ఫీల్డ్ అసిస్టెంట్‌ను సత్వరం విధుల నుండి తప్పించి చట్టపరంగా కఠినంగా శిక్షించి విలేకరి నరసింహమూర్తికి న్యాయం చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

విద్యార్థులకు విద్యోపకరణాలు పంపిణీ

విద్యార్థులకు విద్యోపకరణాలు పంపిణీ చేస్తున్న దృశ్యం

పుట్టపర్తిరూరల్, జూన్ 28, ప్రభాతవార్త

పుట్టపర్తి మున్సిపాలిటీ పరిధిలోని ఎనుములపల్లి ప్రాథమిక పాఠశాలలో విద్యార్థినీ విద్యార్థులకు నోటుపుస్తకాలు, పెన్నులు తదితర విద్యోపకరణాలను సత్యసాయి భక్తులు పంపిణీ చేశారు. బుధవారం ఎనుములపల్లి ప్రాథమిక పాఠశాలను సత్యసాయి భక్తులైన లలిత శ్రీనివాణి, సుగుణలు సందర్శించారు. మొదటగా భగవాన్ సత్యసాయి బాబా చిత్రపటానికి పూలమాలలు వేసి భక్తిగీతాలు ఆలపించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, భగవాన్ బాబా వారు చూపిన మార్గంలో తాము వెళుతున్నామని, ఇతోదికంగా సేవా కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలియజేశారు. అనంతరం పాఠశాలల్లోని 136 మంది విద్యార్థులకు పెన్నులు, పెన్సిళ్ళు, పుస్తకాలు, పలకలతో పాటు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు సునీత, ఉపాధ్యాయులు శకుంతలమ్మ, శంకరప్ప, రాజగోపాల్, రేణుక, కవిత, సుభాషిణి తదితరులు పాల్గొన్నారు.

టిడిపి మ్యానిఫెస్టోతో ప్రజలకు భరోసా


ప్రజలకు మ్యానిఫెస్టో ప్రతులు అందచేస్తున్న టిడిపి నాయకులు

హిందూపురం, జూన్ 28 ప్రభాత వార్త : తెలుగు దేశంపార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు విడుదల చేసిన మ్యానిఫెస్టోతో రాష్ట్ర ప్రజల జీవితాలకు భరోసా వుంటుందని ఆ పార్టీ స్థానిక నాయకులు తెలిపారు. పట్టణంలోని చౌడేశ్వరికాలనీలో బుధవారం తెలుగుదేశంపార్టీ నాయకులు భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలను కలిసి టిడిపి మ్యానిఫె స్టోను వివరించారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ మహానాడులో చంద్రబాబు విడుదల చేసిన మ్యానిఫెస్టోను ప్రజల్లోకి తీసుకెళ్లి వచ్చే ఎన్నిక ల్లో తెలుగుదేశం పార్టీ అధికారం చేపట్టే విధంగా ప్రతి ఒక్కరు కృషి చేయాల ని టిడిపి మ్యానిఫెస్టోలో అన్ని వర్గాల ప్రజలకు మేలు జరుగుతుందన్నారు. ప్రజలు గత నాలుగేళ్ల వైకాపా పాలనలో అనేక ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారని వచ్చే ఎన్నికల్లో సైకో పాలన పోయి సైకిల్ పాలన రావాలని వారు పేర్కొన్నారు. ఈ కార్య క్రమంలో తెలుగుదేశంపార్టీ నాయకులు అంబికా లక్ష్మీనారాయణ, కొల్లకుంట అంజనప్ప, డిఇ రమేష్, చంద్రమోహన్, రామాంజినమ్మ, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

దేశానికే దిక్సూచిగా విద్యా రంగంలో జగన్ సర్కార్ విప్లవాత్మక సంస్కరణలు

-అమ్మఒడి 4వ విడత విడుదల సందర్భంగా సీయం జగన్ చిత్రపటానికి క్షీరాభిషేకం

ఉరవకొండలోని ఎస్.కె.ప్రభుత్వ ఉన్నత పాఠశాలవద్ద ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ చిత్రపటానికి క్షీరాభిషేకం నిర్వహిస్తున్న దృశ్యం

ఉరవకొండ, జూన్ 28 ప్రభాతవార్త

దేశానికే దిక్సూచిగా ముఖ్యమంత్రి వై.ఎస్.జగనో మోహన్‌రెడ్డి నేతృత్వంలోని వైసీపీ ప్రభుత్వం విద్యారంగంలో ఎన్నో విప్లవాత్మక సంస్కరణలు తీసుకొచ్చిందని వైసీపీ విద్యార్థి విభాగం జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి యం.జిలాన్‌బాషా అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం బుధవారం వరుసగా 4వ విడత జగనన్న అమ్మఒడి సాయం తల్లుల ఖాతాల్లో జమ చేసిన సందర్భంగా పట్టణంలోని స్థానిక ఎస్.కె.ప్రభుత్వ ఉన్నత పాఠశాలవద్ద వైసీపీ విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో విద్యార్థుల తల్లులతో కలిసి ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మండల కో ఆప్షన్ సభ్యుడు పామిడి సలీమ్, వైసీపీ విద్యార్థి విభాగం నియోజకవర్గ ఉపాధ్యక్షుడు తేజ, మండల అధ్యక్షుడు దేవా, ప్రధాన కార్యదర్శి ఆసీఫ్, కార్యదర్శి పవన్‌తో కలిసి మాట్లాడుతూ పేద విద్యార్థులు ఉన్నత చదువులు చదివి ఉన్నత స్థానాల్లో ఉండాలన్న ఉద్దేశంతో జగన్ ప్రభుత్వం విద్యారంగానికి పెద్దపీట వేస్తోందన్నారు. గత ప్రభుత్వంలో విద్యార్థులు తమ హక్కుల కోసం అనేక పోరాటాలు చేయాల్సిన దుస్థితి ఉండేదని నేడు జగన్ ప్రభుత్వం ప్రభుత్వంలో అన్ని సౌకర్యాలు సమకూరుతున్నాయన్నారు. నాడు-నేడు కింద ప్రభుత్వ పాఠశాలలు కార్పోరేట్‌కు మించి సౌకర్యాలతో రూపుదిద్దుకోగా విద్యార్థుల కోసం జగనన్న అమ్మఒడి, వసతి దీవెన, విదా య దీవెన, విద్యా కానుక, ఫీజు రియంబర్స్‌మెంట్ తదితర ఎన్నో కార్యక్రమాలను అమలు చేస్తూ విద్యార్థులను ప్రోత్సహించడం జరుగుతోందన్నారు. ఈ కార్యక్రమంలో టౌన్ బ్యాంక్ డైరెక్టర్ యం.ఇంతియాజ్‌బాషా, వైసీపీ మైనార్టీ నాయకులు అన్వర్, రఫీక్, ఖాధర్, విద్యార్థి విభాగం నాయకులు బాబ్‌జాన్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమానికే ప్రాధాన్యత - ఎమ్మెల్యే

ప్రజలతో ఎమ్మెల్యే వైవిఆర్ మాట్లాడుతున్న దృశ్యం

గుత్తి, జూన్ 28 ప్రభాతవార్త

రాష్ట్రంలో పార్టీలకు అతీతంగా ప్రజా సంక్షేమానికి తమ ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తూ చిత్తశుద్ధితో కృషి చేస్తోందని ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డి పేర్కొన్నారు. మండలంలోని ఇసురాళ్లపల్లిలో బుధవారం ఆయన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యాభివృద్ధే లక్ష్యంగా అమ్మఒడి పథకాన్ని చేపట్టి తల్లుల ఖాతాల్లోకి నేరుగా ఏడాదికి 15 వేల రూపాయల చొప్పున నగదు విడుదల చేస్తున్న ఘనత జగన్ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. గుంతకల్లు నియోజకవర్గం వ్యాప్తంగా 294 మంది విద్యార్థుల తల్లుల ఖాతాల్లో 38.8 కోట్ల రూపాయల నిధులను జగన్ బటన్ నొక్కి వారి ఖాతాల్లో జమ చేయడం జరిగిందన్నారు. సమస్యలు ఏవైనా వుంటే వాలంటీర్ల ద్వారా జగనన్న సురక్ష కార్యక్రమంలో నమోదు చేసుకోవాలని సూచించారు. తమ ప్రభుత్వం ఇచ్చిన హామీల్లో 98 శాతం పూర్తి చేసిందన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి వారికి వివరించారు. మరోదఫా జగన్ ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో గుంతకల్లు మున్సిపల్ వైస్ చైర్మన్ నైరుతిరెడ్డి, మార్కెట్‌యార్డుచైర్మన్ సునీలయాదవ్, సర్పంచు వాసుదేవరెడ్డి, ఎంపిపి విశాలాక్షి, జెడ్‌టిపిటిసి రాధికాయాదవ్, తహశీల్దార్ మహబూబ్‌బాష, ఎంపిడిఓ శ్రీనివాసులు, వైకాపా మండల ఇన్‌చార్జ్ శ్రీనివాసరెడ్డి, కన్వీనర్లు హుసేన్‌పీరా, గోవర్ధన్‌రెడ్డి, క్రషర్ మధుసూదన్‌రెడ్డి, మాజీ జెడ్‌పిటిసి ప్రవీణ్‌కుమార్, సంబంధిత అధికారులు, ఎంపిటిసిలు, కౌన్సిలర్లు, పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

త్యాగానికి ప్రతీక బక్రీద్

- అల్లా దయతో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలి

- మాజీ ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్

మాజీ ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్

కదిరి, జూన్ 28 ప్రభాతవార్త : నియోజకవర్గంలోని ముస్లిం సోదరులందరూ బక్రీద్ పండుగను ప్రశాంత వాతావరణంలో సుఖ సంతోషాలతో జరుపుకోవాలని టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జ్, మాజీ ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ ఆకాంక్షించారు. త్యాగానికిప్రతీక బక్రీద్ పండుగ అని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. త్యాగం, సహనం, బక్రీదు పండుగ ఇచ్చే సందేశమన్నారు. దైవ ప్రవక్త ఇబ్రహీం మహోన్నత త్యాగాన్ని స్మరించుకుంటూ బక్రీద్ పండుగ జరుపుకుంటారన్నారు. భక్తి భావం, విశ్వాసం, కరుణ, ఐక్యతకు సంకేతమైన ఈ పండుగను భక్తి శ్రద్ధలతో ఘనంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు. అల్లాహ్ దయతో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు.

ముస్లిం సోదరులకు బక్రీదు శుభాకాంక్షలు

ఎమ్మెల్యే డా.పివి.సిద్దారెడ్డి

ఎమ్మెల్యే డా.పివి.సిద్దారెడ్డి

కదిరి, జూన్ 28 ప్రభాతవార్త : నియోజకవర్గంలోని ముస్లిం సోదరీ, సోదరులకు ఎమ్మెల్యే డా.పివి.సిద్దారెడ్డి బక్రీద్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు బుధవారం ఓ పత్రికా ప్రకటన విడుదల చేశారు. త్యాగం, సహనం బక్రీద్ పండుగ ఇచ్చే సందేశాలన్నారు. దైవ ప్రవక్త ఇబ్రహీం మహోన్నత త్యాగాన్ని స్మరించుకుంటూ ఈ పండుగను ఘనంగా జరుపుకోవాలని భక్తి భావం, విశ్వాసం, కరుణ, ఐక్యతకు సంకేతమైన బక్రరీద్ పండుగను భక్తి శ్రద్ధలతో ఘనంగా జరుపుకోవాలని ఎమ్మెల్యే సిద్దారెడ్డి ఆకాంక్షించారు.

ప్రతి కుటుంబానికి జగన్ ప్రభుత్వం ద్వారా లబ్ధి

- మడకశిర ఎమ్మెల్యే డాక్టర్ తిప్పేస్వామి

గడప గడపలో పాల్గొన్న ఎమ్మెల్యే దృశ్యం

అమరాపురం,జూన్ 28,ప్రభాతవార్త:

రాష్ట్రంలో జగన్ ప్రభుత్వం ద్వారా ప్రతి కుటుంబానికి లబ్ధి చేకురినట్లు మడకశిర ఎమ్మెల్యే డాక్టర్ తిప్పేస్వామి తెలిపారు. మండల పరిధిలో పి.శివరం గ్రామము నందు బుధవారం జరిగిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి ఎమ్మెల్యేతో పాటు జడ్పిటిసి స్వారక్క నరసింహమూర్తి,ఎంపీపీ ఈరన్న,ఎంపిడిఓ మునిస్వామి,వక్కలిక కార్పోరేషన్ డైరెక్టర్ రాజేశ్వరి శంకర్‌రెడ్డి,వైస్ ఎంపీపీ కృష్ణమూర్తి,సర్పంచ్ చిత్తప్ప,మాజీ సర్పంచ్ ప్రసాద్,అంబరీష్ బాబులు,శివరం మంజులు పాల్గొ న్నారు. ఈ సందర్భంగా గ్రామంలో స్థానిక ప్రజాప్రతినిధులు,నాయకులు, వాలంటీర్లు,అధికారులతో కలసి ప్రతి ఇంటికి వెళ్లి సంక్షేమ పథకాలను వివరిస్తు ఆకుటుంబాలకు ప్రభుత్వం ద్వారా అందిన లబ్ధికి సంబందించిన కరపత్రాలను ఆయన అందజేశారు. ఈ సందర్భంగా శివరం గ్రామంలోని మాజి ఎంపిటిసి,సీనిచర్ వైకాపా నాయకుడు దివంగత శ్రీరామ్‌రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం గ్రామంలోని ప్రధాన సమస్యలను సీనియర్ వైకాపా నాయకుడు శివరం మంజునాథ్, ప్రసాధ్,వైస్ ఎంపిపి కృష్ణమూర్తి,అంబరీష్ బాబుల ద్వారా తెలుకోని సమస్యల పరిష్కా రానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే పేర్కొన్నారు. నేడు ముఖ్య మంత్రి జగన్మోహన్‌రెడ్డి అనేక సంక్షేమ పథకాలను నిరుపేదలకు ప్రవేస పెట్టి,సచివాలయాల ద్వారా అందిస్తున్నట్లు అయన పేర్కొన్నారు.అనంతరం గ్రామంలోని ప్రధాన సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రజల నుండి సమస్యలపై వినతులు స్వీకరిం చారు.ఈ కార్యక్రమం నందు ఎస్ఐ వెంకటేశ్వర్లు, గ్రామ కార్యదర్శి శర్మ మరియు స్థానిక నాయకులు జె.కె.నరసింహమూర్తి, సర్పంచ్ తిప్పేస్వామి, బి.డి.నరసింహమూర్తి, కెంచప్ప,నారాయణ ,సిద్దప్ప,రాజు,కెంకర నరసింహమూర్తి,సర్పంచ్ ఈరన్న,కృష్ణమూర్తి, డిలర్ తిప్పేస్వామి,ఎంపిటిసి లింగరాజు,ఉదుగు రు శివ,ఉదుగురు తిప్పేస్వామి,ఆశా,అంగనవాడి వర్కక్లు పాల్గొన్నారు.

డ్రగ్స్‌ను సమూలంగా రూపుమాపాలి

- జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు

సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌కుమార్, ఎస్పి ఎస్.వి.మాధవ రెడ్డిలు , హాజరై వివిధ శాఖల అధికారులు

శ్రీసత్యసాయిజిల్లా, జూన్ 28, ప్రభాతవార్త ప్రతినిధి:

రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి రాష్ట్రాన్ని నాలుగు నెలల్లోగా డ్రగ్స్ రహిత రాష్ట్రంగా చేయాలని ఆదేశించడం జరిగిందని, ప్రభుత వ్ లక్ష్యాన్ని చేరుకునేలా శ్రీసత్యసాయి జిల్లాలో డ్రగ్స్‌ను సమూలంగా రూపుమాపాలని జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాలు నందు మత్తు పదార్థాలు, మాదకద్రవ్యాల నివారణపై జిల్లా ఎస్పి ఎస్.వి.మాధవ రెడ్డితో కలసి జిల్లా కలెక్టర్ సమీక్షాసమావేశం నిర్వహించా రు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ, డ్రగ్స్ సంస్కృతి ఇప్పుడిప్పుడే మొదలవుతోందని, ఆదిలోనే అరికట్టాల్సి ఆవసరం ఉందన్నారు. కదిరి ప్రాంతంలో ఎక్కువగా డ్రగ్స్ కేసులు వస్తు న్నందున ప్రత్యేక దృష్టి సారించి సరిహద్దులు, పరిశ్రమల ప్రాంతాలలో నాకాబందీ పెట్టి డ్రగ్స్ సరఫరా మూలాలు ఎక్కడ ఉన్నాయో కనిపెట్టి ఆ మూలలు తొలగించేందుకు చర్యలు తీసుకోవాల న్నారు. డ్రగ్స్ నిర్మూలనకు ఎస్పి ఎస్.వి.మాధవ రెడ్డి ఆధ్వర్యంలో చేపడుతున్న యాక్టివిటిలు బాగున్నాయని అభినందించి, వాటిని కొనసాగిం చాలని కోరారు. అనంతరం జిల్లా ఎస్పి ఎస్.వి. మాధవ రెడ్డి మాట్లాడుతూ, జిల్లాలో డ్రగ్స్‌ను అరికట్టేందుకు నిత్యం మానిటరింగ్ చేస్తున్నామని, డ్రగ్స్ మూలాలు వైజాగ్ లోని ఎజెన్సీ ప్రాంతా లలో ఉన్నాయని, సప్లై చైన్‌పై నిఘా పెట్టామన్నారు. జిల్లాలోని పాఠశాలలు, కళాశాల లు, మానిటరింగ్ చేస్తున్నామని, ముఖ్యంగా రైల్వేను డ్రగ్స్ సరఫరాకు వాడుకుంటున్నందున రైల్వే పోలీసులు అప్రమత్తంగా ఉండేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఈ సమావేశంలో పెనుకొండ సబ్ కలెక్టర్ కార్తీక్, అడిషనల్ ఎస్పి ఎన్.విష్ణు, ఆర్‌డిఓలు భాగ్యరేఖ, తిప్పేనాయక్, రాఘవేంద్ర, బిసి లెఫ్టర్ శాఖ అధికారి నిర్మలాజ్యోతి, డిటిడబ్ల్యూఓ మోహన్‌రామ్, ఎఫ్ఆర్‌ఓ వేణుగోపాల్, ఇంటెలిజెన్స్ డిఎస్పి గోవింద్, పట్టుపరిశ్రమ శాఖ్ జెడి పద్మమ్మ, సోషల్ వేల్ఫేర్ డిడి శివరంగప్రసాద్, కలెక్టరేట్ సూరిటెండెంట్ అనుపమ, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

ధృవీకరణపత్రాల జాబితా సిద్ధం చేయండి

వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ తదితరులు

పుట్టపర్తిరూరల్, జూన్ 28, ప్రభాతవార్త

జగనన్న సురక్ష కార్యక్రమంలో భాగంగా వాలంటీర్లు ఇంటింటికి వెళ్ళి ప్రజలకు కవాల్సిన వివిధ రకాల ధృవ పత్రాల జాబితా సిద్ధం చేయాలని, వారికి ఉన్న సమస్యలకు టోకెన్ రైజ్ చేసి అందుకు సర్వీస్ రిక్వెస్ట్ చేసి పరిష్కరించాల్సి ఉంటుందని, జులై 1వ తేది నుండి జగనన్న సురక్ష క్యాంపులు నిర్వహించాలని అందుకు మండల స్థాయి అధికారులు అప్రమ త్తంగా ఉండాలని శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు సూచించారు. బుధవారం విజయ వాడ జగనన్నసురక్ష క్యాక్రమం అమలుపై ప్రత్యేక ప్రధానకార్యదర్శి పూనంమాలకొండయ్య, ముఖ్య మంత్రి కార్యాలయ అదనపు కార్యదర్శి భరత్ గుప్తా, ముఖ్యమంత్రి కార్యదర్శి ముత్యాలరాజులు అన్ని జిల్లాల కలెక్టర్‌లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ నందు పుట్టపర్తి కలెక్టరేట్ నుండి జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు, పెనుకొండ సబ్ కలెక్టర్ కార్తీక్, డిఆర్ఓ కొండయ్య తదితరులు పాల్గొన్నా రు. ప్రజల అభిప్రాయం ఏమిటి, సాంకేతిక పరంగా ఏమైన సమస్యలు ఉన్నాయా? గమనించి నివేదిక అందించాలన్నారు. వాలంటీర్లు ఇంటింటికి వెళ్ళి నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ పూర్తి స్థాయి సర్వే చేయాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో ట్రైనీ డిప్యూటీ కెలక్టర్లు భవానీ శంకరి, మధులత, హౌసింగ్ పిడి చంద్రమౌళి రెడ్డి, డిఆర్‌డిఎ పిడి నరసయ్య, గ్రామ, వార్డు సచివాలయాల నోడల ఆఫీర్ శివారెడ్డి, ఎపిఎంఐపి పిడి సుదర్శన్, జిల్లా ఉద్యానశాఖ అధికారి చంద్రశేఖర్, డిసిహెచ్ఎస్ డా.ఎం.టి.నాయక్, పట్టు పరిశ్రమ శాఖ జెడి పద్మమ్మ, సివిల్ సప్లై డిఎం అశ్వర్థనారాయణ నాయక్, సోషల్ వెల్ఫేర్ డిడి శివరంగ ప్రసాద్, చేనేత జౌళిశాఖ ఎడి రమేష్, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్టుపై దాడికి పాల్పడిన వారిని కఠినంగా శిక్షించండి

-ఎస్‌పిని కోరిన పాత్రికేయులు

ఎస్‌పికి వినతిపత్రం సమర్పిస్తున్న పాత్రికేయులు దృశ్యం

పుట్టపర్తిరూరల్, జూన్ 28, ప్రభాతవార్త

ఇటీవల టివి 99 జర్నలిస్టు నరింహమూర్తిపై మారాల ఫీల్డ్ అసిస్టెంట్ రామ్మోహన్ తన అనుచరులతో పాటు దాడి చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తూ దాడికి పాల్పడిన వ్యక్తిపై కఠిన చర్యలు తీసుకోవాలని శ్రీసత్యసాయి, అనంతపురం ఉమ్మడి జిల్లాల జర్నిలిస్టులు జిల్లా ఎస్‌పి ఎస్.వి.మధవ రెడ్డికి వినతిపత్రం సమర్పించారు. కేవలం ఫోటోలు తీశాడన్న నెపంతో ఒక జర్నలిస్టుపై రౌడీల్లా దాడి చేయడం దారుణమన్నారు. అంతేకాకుండా నరసింహమూర్తి భార్యపై దాడి చేసి ఆమె స్పృహ కోల్పోయిన సమయంలో నాలుగుతులాల తాళిబొట్టు బంగారు చైనును సైతం దోపిడి చేయడం దారుణమన్నారు. ఈ విషయమై సమగ్రవిచారణ చేయించి దాడికి వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకొని బాధితుడికి న్యాయం చేయాలని, ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా తగిన రక్షణ కల్పించాలని జర్నలిస్టులు డిమాండ్ చేశారు. ఒక ప్రజా ప్రతినిధి ప్రొద్బలంతోనే ఈ ఇందుకు సానుకూ లంగా స్పందించిన ఎస్‌పి ఎస్‌వి మాధవ రెడ్డి న్యాయం జరిగేలా చూస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టివి 99 అనంతపురం, శ్రీసత్యసాయి ఉమ్మడి జిల్లాల స్టాఫర్ ప్రతిమ, శ్రీసత్యసాయి జిల్లా అక్రిడేషన్ కమిటీ మెంబర్ సి.పుల్లయ్య, సీనియర్ పాత్రికేయులు బాబు, మురళీ, శ్రీనివాసులు, రవిశంకర్‌లతో పాటు పలువురు పాత్రికేయులు పాల్గొన్నారు.

కుష్టు వ్యాధిపై సర్వే, అవగాహన

హెల్త్!: ప్రజలకు కుష్టు వ్యాధిపై అవగాహన కల్పిస్తున్న దృశ్యం

శ్రీసత్యసాయిజిల్లా (వైద్యం), జూన్ 28, ప్రభాతవార్త

ప్రాథమిక ఆరోగ్యకేంద్రం పుట్టపర్తి పరిధిలోని జగరాజుపల్లి, పైపల్లి, గ్రామాలలో ఫ్యామిలీ ఫిజిషియన్ కార్యక్రమాన్ని కుష్టు వ్యాధిపై అవగాహన, మాతా శిశు సంరక్షణ, సీజనల్ వ్యాధుల పట్ల వైద్యాధికారి డా.జోత్స్న కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వారు వైద్యసిబ్బందితో కలసి గ్రామాలలోని ప్రతి ఇంటిని సందర్శిస్తూ ప్రజలకు అందు సేవలను గర్భిణుతులు, బాలింతలకు ఎన్‌సిడి, సిడి మరియు ఇంటి వద్ద పడక నుండి లేవలేని వారికి, చిరువ్యాధులకు చికిత్స అందించి ల్యాబ్ పరీక్షలను, మందులను ప్రజలకు అందించారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, 104 నందు అందించు సేవలను సద్వినియోగం చేసుకొని ఆరోగ్యవంతమైన జీవనం సాగించాలని, వ్యాయామం చేయడం ద్వారా శారీరక ఉల్లాసం, మానసిక ఒత్తిడి తగ్గి ఆరోగ్యంగా ఉండి సంతోషకరమైన జీవనం కొనసాగించాలని తెలియజేశారు. డ్రైడే ఫ్రైడే పాటించాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, విషజ్వరాల బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, పౌష్టికాహారం తీసుకోవాలన్నారు. కుష్టు వ్యాధిపై అవగాహన కల్పించి ఆశా కార్యకర్తలు నిర్వహించు సర్వేను పరిశీలించి ప్రజలు కుష్టు వ్యాధిబారిన పడకుండా ఆరోగ్యసూత్రాలు పాటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ నగేష్, సూపర్‌వైజర్లు వెంకటరమణ, చంద్రకళ, ఎంఎల్‌హెచ్‌పి లక్ష్మినారాయణమ్మ, అపర్ణ, ఆరోగ్యకార్యకర్తలు శివ, నాగజ్యోతి, ఆశా కార్యకర్తలు జ్యోతి, చన్నకిష్ణమ్మ, లక్ష్మిదేవి, 104 సిబ్బంది లక్ష్మిపతి, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

వర్షం వచ్చి పేరూరు డ్యాంకు నీరు చేరితే అది మీ క్రెడిటేనా..

- కనీసం జలాశయం గేట్లు నిర్వహణ కూడా సరిగా చేయలేదు

- దొంగే దొంగ అన్నట్టు ఉంది ప్రకాష్‌రెడ్డి తీరు - రాప్తాడు ఎమ్మెల్యేపై విరుచుకు పడిన రామగిరి మండల టీడీపీ నాయకులు


మాట్లాడుతున్న టీడీపీ నాయకులు

రామగిరి, జూన్ 28 ప్రభాతవార్త

రాప్తాడు ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డి తీరు దొంగే దొంగ అన్నట్టుగా ఉందని రామగిరి మండల తెలుగుదేశం పార్టీ నాయకులు తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డి చేసిన వ్యాఖ్యల మీద రామగిరి మండల టీడీపీ నాయకులు విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పేరూరు జలాశయానికి దేవుడు దయ వల్ల వర్షాలు వచ్చి నీరు వస్తే అది తామే తెచ్చినట్టు చెప్పుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కనీసం నాలుగేళ్లలో జలాశయం గేట్ల నిర్వహణ కూడా సరిగా చేయలేదని, గేట్లు విరగొట్టే పరిస్థితి తీసుకొచ్చారని వారు విమర్శించారు. వచ్చిన నీరును సరిగా వినియోగించలేక వృథా చేసిన చేతగాని చేతలు మీరు అని చురకలు అంటించారు. పేరూరు ఏటిలో నిర్మిస్తున్న బ్రిడ్జి అత్యంత నాణ్యత రాహిత్యంగా ఉందని ఇక్కడ వాడుతున్న ఇసుక, సిమెంట్, ఇనుము అన్ని నాసిరకమైనవని విమర్శించారు. మేము వీధిలైట్లు గురించి మాట్లాడితే మీకెందుకు అంటున్నారు.. మా ప్రభుత్వంలో ఎల్ఈడి లైట్లు తెచ్చి ఈ పంచాయితీ మొత్తం వెలుగులు నింపామన్నారు. ఈ రోజు మొత్తం గ్రామాలన్నీ చీకటిమయం ఎందుకయ్యాయని ప్రశ్నిస్తే.. ముందు మీరు బస్సుకు డీజిల్ వేసుకోండి అంటారా.. డీజిల్ గురించి మేము మిమ్మల్ని అడిగామా ఇదేనా మీ సమాధానం అంటూ నేతలు నిలదీశారు. మైనింగ్ దొంగలు.. ఉపాధి దొంగలు.. ఇసుక దొంగలు.. అని మమ్మల్ని అంటుంటే.. దొంగే దొంగ అన్నట్టు ఉందని విమర్శించారు. మీ ప్రభుత్వం వచ్చిన తర్వాతే ఈ రాష్ట్రంలో ఉన్న ప్రకృతి సంపద అంటే మైనింగ్, ల్యాండ్, స్యాండ్, కొండలు, గుట్టలు, పేదల భూములు, ప్రభుత్వ భూములు దోచేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ సుధాకర్, తెలుగు యువత అధ్యక్షులు శ్రీధర్‌నాయుడు, ఎస్సీ సెల్ నియోజకవర్గం ప్రధాన కార్యదర్శి డి.పోతన్న, మైనార్టీ అధ్యక్షులు దాదాపీరా, గ్రామ క మిటీ అధ్యక్షులు సుబ్బు, పేరూరు 2 యూనిట్ ఇన్‌చార్జ్ కురుబ వెంకటేష్, సురేష్, మండల కమిటీ కోశాధికారి శ్రీనివాస్, భాస్కర్‌రెడ్డి, సిద్దయ్య, ఆదెప్ప, వడ్డే పెద్దాయప్ప, దండోరా శ్రీరాములు, కురువ గోవిందు, బొమ్మయ్య, జన్నావులు, కొలిమి శివయ్య, బెస్త మల్లికార్జున, బుర్ర వెంకటేషులు తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.